స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 193 * హైద్రాబాదు 23....7....1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

101827

భారతీయ ప్రదర్శనంపై ఆసక్తి

మాస్కో, జులై 22:- మాస్కోలోని భారత జాతీయ ప్రదర్శనలో ఉంచిన వివిధ భారతీయ ఉత్పత్తుల పట్ల సోవియట్ వాణిజ్యవర్గాలు అధిక ఆసక్తిని కనబరుస్తున్నారని భారత అంతర్జాతీయ వాణిజ్యమంత్రి మను భాయిషా తెలిపారు. యూరప్‌లోని అన్ని సోషలిస్టు దేశాల వాణిజ్య సంస్థల ప్రతినిధులు ఈ ప్రదర్శనను తిలకించడానికి ఆహ్వానించబడినారు. వారు ఈ ప్రదర్శనను చూచిన పిమ్మట భారత దేశంతో వాణిజ్య సంబంధాల పెంచుకొనే అవకాశాల పరిశీలింపవచ్చునని శ్రీషా అన్నారు. భారత దేశం వినిమయ సరుకులనేకాక తేలిక రకం యంత్రపరికరాలను యంత్రాలను గూడా విక్రయించ గలరని తెలిపారు.

తెలుగు విజ్ఞాన సర్వస్వం 7వ సంచిక

ప్రధానమంత్రిచే ఆవిష్కరణ మహోత్సవం

హైద్రాబాద్, జులై 22: బొలారంలో రాష్ట్రపతి నిలయంలో 1938జులై 29వ తేదీ మంగళవారం సాయంత్రం 3 గం 45 నిల.కు భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తెలుగులో విజ్ఞానసర్వస్వం 7వ సంచికను రాష్ట్రపతి డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ సమక్షంలో ఆవిష్కరిస్తారు.

మతాలు, తత్వశాస్త్రవిషయాలు విపులముగా వివరించిన ఈ సంచికను రేడియో సమాచారశాఖ మంత్రి డా॥ బెజవాడ గోపాల్ రెడ్డి భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు బహూకరిస్తారు.

సమష్టివైమానిక విన్యాసాలకు ఇండియా అంగీకారం

భారత విమాన దళ సిబ్బందికి ఆధునిక విధానాలలో శిక్షణ

న్యూఢిల్లీ, జులై 22

యునైటెడ్ స్టేట్సు బ్రిటన్ విమానాలతో కలిసి భారత విమానదళం సంయుక్త శిక్షణ విన్యాసాల స్వల్పకాలంపాటు జరుపుటకు భారత ప్రభుత్వము తన అమోదాన్ని తెలిపింది.

పూర్తిగా భారత విమానదళ ఆధ్వర్యంలో జరిగే ఈ విన్యాసాలు భారత విమానదళంవారి శిక్షణకు అనుభవాన్ని ఇప్పించుటకుద్దేశించబడినవి. ఈవిన్యాసాలందు రాడార్ తదితర కమ్యూనికేషన్‌లు ఉపయోగించబడుతవి.

పూర్తిఉత్తర సరిహద్దును కలిపే విధంగా రాడార్ యంత్ర పరికరాల మర్చడానికి యునైటెడ్ స్టేట్సు ఇస్తున్న సహాయాన్ని భారత ప్రభుత్వము స్వీకరిస్తున్నది.

ఈ సమష్టి విన్యాసాలు ఇరుపడ మూటే భారతదేశంపై రాడి జరిగే పక్షంలో యునైటెడ్ స్టేట్సు బ్రిటన్‌లు అదుకుంటాయని అట్టి ఒప్పందానికి వచ్చాయని అర్థంకాదని భారత విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రకటన తెలుపుతున్నది. అట్టి పరిస్థితి ఏర్పడినప్పుడు బ్రిటన్ యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వాలు భారత ప్రభుత్వముతో సంప్రదించగలవు.

చైనా నుండి భవిష్యత్తులో విమానదాడులు జరిగిన తట్టుకునేలా భారత విమాన దళాన్ని పటిష్టం చేయుటకు భారత ప్రభుత్వం కృషి చేస్తున్నది. బ్రిటన్ గూడా భారత విమాన దళానికయి ఎలెక్ట్రానిక్ మరియు ఇతర కమ్యూనికేషన్స్ పరికరాల ఇవ్వడానికి అంగీకరించింది.

మనదేశంలో రాడార్ యూనిట్లు ఏర్పాటుకు 12 నుండి 18 నెలలు పట్టకలదు కావున యునైటెడ్ స్టేట్సు మొబైల్ రాడార్ సెట్ల పంపి భారత విమానదళ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ఆయత్తతను వ్యక్తం చేసింది. భారత దేశంలో రాడార్ యూనిట్లు నెలకొల్పబడేవరకు యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వం మొబైల్ యూనిట్లు ఉంచుతుంది. భారతదేశంలో జరుపబడే శిక్షణ విన్యాసాలకయి ఆధునిక పైటరువిమానాలు యు.ఎస్. బ్రిటిష్ ప్రభుత్వాల నుండి పంపబడుతవి.

భారత విమాన దళాన్ని పరిపుష్టం చేయడానికయి సోవియట్ యూనియన్ నుండి గూడా విమానాలకు కమ్యూనికేషన్స్ యంత్ర పరికరాలను సంపాదించేందుకు ప్రయత్నం జరుగుచున్నది.

ఈ సమష్టి విన్యాసాలు కొన్ని వారాలపాటు సాగుతవి.

ఆవ్రో ఫ్యాక్టరీ విస్తరణ పథకం

ఎయిర్ వైస్ మార్షల్ హర్జిందర్ సింగ్ ప్రకటన

అలహాబాద్, జులై 22

కాన్పూరులో ఆవ్రో రవాణా విమానాల ఉత్పత్తిని విస్తరించే బ్రహ్మాండమైన పథకం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు ఎర్ యిస్ వైస్ మార్షల్ హర్జిందర్ సింగ్ నేడు అన్నారు.

మనౌరీ అనుచోట వైమానికుల విన్యాసంలో ప్రసంగిస్తూ ప్రస్తుతము కాన్పూర్‌లో ఆవ్రో విమానాల ఫ్యాక్టరీ ఉన్న ప్రదేశం దగ్గరగల గ్రాండ్ ట్రంకరోడ్ ఇరుప్రక్కలా పెద్దపెద్ద ఫ్యాక్టరీలు నిర్మించబడనున్నాయనీ ఈ విస్తరణ పథకము ప్రకారం సుమారు 12వేల మందికి ఉద్యోగాలు లభిస్తుందనీ తెలియజేశారు.

పత్రికల్లో ఈ ఫ్యాక్టరీని గురించి వచ్చిన విమర్శలవల్ల ప్రయోజనేటు, పల్లికురంగాలమధ్య వైరుధ్యం ఏర్పడినందుకాయన విచారం వ్యక్తపరిచారు విమర్శలెన్నడూ జాతిప్రయోజనాలకు భంగకారిగా పరిణమించరాదని ఆయన హెచ్చరించారు. ఆవ్రో-సువతో విమానం కాంబోడియాలో ప్రదర్శింపబడినప్పుడు కాంబోడియా అధివతి ప్రిన్స్‌నరోదంసిహానౌక్ ఒక భారతీయ పత్రికా సంపాదకీయ విమర్శను తనకుచూపించి ఇటువంటి విమానాన్ని దిగుమతి చేసుకోవడము సబబాఅని ప్రశ్నించారనీ అజ్ఞానంవల్ల కావించే ఇటువంటి విమర్శలుబాధ్యతారహితమైనవిదేశద్రోహకరమైనవనీఏర్ వైస్ మార్షల్ హర్జిందర్ సింగ్ ప్రకటించారు.

ఆవ్రో విమాననిర్మాణ కర్మాగారమువంటి పథకాన్ని ప్రపంచములో మరే వైమానికశాఖగాని ఇంతకరకూ చేపట్టలేదనిగూడా ఆయన పేర్కొన్నారు. ఈ విషయములో ఏర్‌ఫోర్సు కన్నమన కృషి మించిందన్నారు.

దేశంలో సాంకేతిక నైపుణ్యంగాని ఇతర ప్రజ్ఞాపాటవాలుగాని లోపంగా లేవని కూడా హర్జిందర్‌సింగు తెలిపారు.

అస్సాం రాష్ట్రసమస్యలు

ప్రధాని నెహ్రూతో అస్సాం ముఖ్యమంత్రి సంప్రదింపులు

గౌహతి, జులై 22

అస్సాంలో పాకిస్తానీలు ఆక్రమణగా పలస వస్తుండటం, ఇండియాపాకిస్తాన్ సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను ప్రధాని నెహ్రూ అస్సాం ముఖ్యమంత్రి బి. పి. చాలిహా చర్చించారు. పత్రికా ప్రతినిధులు కలువగా తాము అస్సాం రాష్ట్రానికి సంబంధించిన పెక్కు ముఖ్యవిషయాల ప్రధాని నెహ్రూతో చర్చించామన్నారు. ఉత్తర సరిహద్దులో అభివృద్ధి పనుల వల్ల అస్సాం ప్రభుత్వంపై భారము పెరుగుతున్నదని అందువల్ల కేంద్రము ఎక్కువధనాన్ని అస్సాంకు కేటాయించాలని తాముకోరినటుల శ్రీచాలిహా తెలిపారు.

ఇంగ్లీషు భాషాభ్యసన అవసరమే

కాని మాతృభాష ప్రాధాన్యం అధికమని ప్రధాని శ్రీనెహ్రూ అభిప్రాయం

హైద్రాబాద్, జులై 22

కులతత్వాన్ని నుడిచివేస్తున్నటులనే ఇంగ్లీషు భాష నచ్చినవారు ప్రత్యేక వర్గమనే అనే భావాన్ని గూడా తొలగించివేయాలని ప్రధాని నెహ్రూ కోరారు.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సిబ్బంది మరియు శిక్షణ పొందుతున్న అభ్యర్థుల సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ మన దేశంలో పెక్కు కులాలు ఉన్నాయని ఈ భూమిలో ప్రతిచక్కటి కులంగా మారే అవకాశం ఉన్నదని అన్నారు. ఇంగ్లీష్ వచ్చినవారు ఈ భాష రాని వారికన్నా గొప్పవారమని భావిస్తారని ఇతే ఈ భావం క్రమంగా తగ్గుతున్నదని అన్నారు.

ఇంగ్లీష్‌ను నేర్చుకొనడం మాట్లాడటంగాని లేక ఏ ఇతర భాషను అభ్యసించడంగాని రాజకీయాలకు అతీతంగా ఉండాలి. మన దేశంలో భాష సమస్యగూడా రాజకీయమై కూర్చున్నది అని ప్రధాని అన్నారు ఇంగ్లీషు ఎందుకు వ్యతిరేకిస్తున్నారనే అంశాన్ని పరిశీలించినా కొన్ని తరాలవరకు భారతదేశం ఇంగ్లీషు సామ్రాజ్యానికి బానిసగా ఉండటమనే స్పష్టమవుతుంది. ఇంగ్లీష్ తెలిసినవారు చదవవచ్చి మాట్లాడగలిగినవారు అది ఒక ప్రత్యేక హోదాను ఇస్తున్నదని తలచడ కద్దు. కాని ఇట్టి భావం ఆక్షేపణకరమైనది అసహజమైనది. ఇంగ్లీష్‌అంటే ప్రేమించడంలేదు. ప్రత్యేక మానసికతత్వాన్ని కల్గి ఉండట లేదు. ఇంగ్లీషుమానాలేక మరే ఇతర భాషలగాని వాని ఉపయోగాన్నిబట్టి ఆలోచించాలి, నేర్చుకోవాలి. ఇంగ్లీష్ ప్రాంతీయ భాషలకన్నా లేక మాతృభాషకన్నా ప్రత్యేక ప్రతిపత్తిని కల్గి ఉండాలని ఎవరైనా కోరితే వారు ఇంగ్లీష్‌కే ఎక్కువ ఉపకారాన్ని చేస్తున్నారన్న మాట.

ఇంగ్లీష్ వచ్చిన వారిమధ్య రాని వారిమధ్య ఈ భాష అడ్డంకిగా మారరాదని ప్రధాని కోరారు. వాస్తవమైన అభివృద్ధి మాతృ భాషలోనే జరుగాలి. అందువల్ల ప్రాంతీయ భాషలలో విద్యా బోధన అయితే, తీసికోడంగా ఇంగ్లీష్‌ను లేక హిందీని నేర్చుకోవాలా అన్నదే ఇప్పటి ప్రశ్న. మాతృ భాషలో బోధనవల్లనే బాలుర మనస్సు బాగా వికాసిస్తుంది. ప్రాంతీయ భాషలను ఉన్నత స్థాయి విద్యకై ఉపయోగించవచ్చునిఇందుకై శాస్త్రీయ సాంకేతిక పదజాలం గూర్చి కొంత ఇబ్బంది రావచ్చని ఈ పదజాలాన్ని సృష్టించి అట్టి ఇబ్బందుల తొలగించడం మంత కష్టమైన పనికాదని ప్రధాని నెహ్రూ అన్నారు. విద్యా బోధన అనేది మాతృ భాషద్వారా జరుగాలి దానికి తోడుగా ఇంగ్లీష్ లేక ఇతర భాషల నేర్చుకొనడంవల్ల లాభం చేకూరుతుంది.

నిన్న ప్రధాని నెహ్రూ బేగంపేట విమానాశ్రయంలో దిగినప్పుడు స్వాగతమివ్వబడిన దృశ్యం. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ నగేశ్ ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి మేయరు కుముదినీదేవి మున్నగువారి చిత్రంలో ఉన్నారు.

ఆసియాను ప్రచ్ఛన్న యుద్ధంలోకి దింపుతున్న పాకిస్తాన్ ప్రచారం

నేపాలీ పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 22

చైనా-ఇండియా సరిహద్దు వివాదంపట్ల పాకిస్తాన్ ప్రదర్శిస్తున్న వైఖరికి ఖట్మాండూనుంచి నేపాలీ భాషలో వెలువడే దినపత్రిక "నేపాల్" తీవ్ర నిరసనను తెలియచేసింది.

"ప్రస్తుత పరిస్థితిలో పాకిస్తాన్ అనుసరిస్తున్న సంకుచితమైన, అన్యుదయ నిరోధకమైన, విధానం స్వాతంత్ర్య ప్రియ దేశాలమధ్యన చిచ్చు లుకల్పించడమేగాక ఆసియా ఖండం యావత్తూ ప్రచ్ఛన్న యుద్ధంలో ముంచివేయడం కూడా జరుగుతోంది. ఇది అమిత దురదృష్టకరం" అని ఆ పత్రిక వ్రాసింది. ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది.

"చైనా దురాక్రమణ ప్రతిఘటనకు పశ్చిమ దేశాలనుంచి భారతదేశం సహాయాన్ని స్వీకరించడమే పాకిస్తాన్ ఆగ్రహానికి ముఖ్య కారణం. సరిహద్దు వివాదం విషయంలో మెలికలుపెట్టి, కాశ్మీరు సమస్యను తమకు అనుకూలంగా పరిష్కారం చేసుకోవాలని పాకిస్తాన్ తలంపు. పాశ్చాత్య దేశాల సహాయాన్ని భారతదేశం స్వీకరించడం వల్ల క్రొత్త ప్రమాదం ఏర్పడిందంటూ వ్యతిరేక ప్రచారం భారీ ఎత్తున పాకిస్తాన్ ప్రారంభించింది".

ఇండోనీషియా మహాసముద్రం!

జకార్తా, జులై 22

ప్రెసిడెంట్ సుకర్నో కోర్కె పై హిందూమహాసముద్రం పేరును ఇండోనీషియా మహాసముద్రంగా మార్చినటుల అంటారా వార్తాసంస్థ తెలుపుతున్నది.

నిర్బంధపొదుపుపథకానికి వ్యతిరేకోద్యమం దేశద్రోహచర్య

- శ్రీ వాసవదా

హైద్రాబాద్, జులై 22

అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. వాసవదా నిన్నఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నిర్బంధ పొదుపు పథకానికి వ్యతిరేకముగా శ్రీ డాంగే తలపెట్టిన ఉద్యమము దేశద్రోహ చర్యగా పేర్కొంటూ ఇది దేశాన్ని మోసగించుటకు తలపెట్టిన ఉద్యమమన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు. ఈ ఉద్యమానికి విలువ ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారాయన.

శ్రీ డాంగే నిజాయితీపరుడైతే తాను ఉపాధ్యక్షుడుగా ఉన్న ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్యలోని వామపక్షమే భారతదేశంపై చైనా జరిపిన దండయాత్ర చర్యను ఖండిస్తూ ఒక తీర్మానము చేయించి ఉంటే బాగుండేదని శ్రీవాసవదా అన్నారు. పబ్లిక్ పైవేట్ రంగాలకు చెందిన పరిశ్రమల యజమానులు పారిశ్రామిక తీర్మానము అమలు జరుపుచున్నప్పటికీ శ్రీ డాంగే తృప్తిపడటము లేదన్నారాయన.

భారత దేశంలో ఇప్పుడు తలెత్తిన ఈ విపత్కర పరిస్థితులలో ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వాన నిర్వహించబడే కార్మిక సంఘాలు ఎలాంటి వివాదాన్ని లేవదీయలేవని శ్రీవాసవదా స్పష్టము చేశారు,

శ్రీ వాసవదా రెండు రోజుల క్రితం ఇక్కడకు వచ్చి రాష్ట్ర ఐఎన్.టి.యు.సి. నాయకుల మధ్య తలెత్తిన అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేయుటకు స్థానిక ఐ.ఎన్.టి.యు.సి. నాయకులతో సంప్రదింపులు చర్చలు జరిపారు.

రాష్ట్ర ఐఎన్.టి.యు.సి. లో అభిప్రాయాభేదాలు తలెత్త లేదని సంస్థలో సమైక్యత పాటించబడుచున్నదని వ్యక్తులలో ఏమైనా స్వల్ప అభిప్రాయ భేదాలు అంటూ ఉంటే అవి తొలగించ బడ్డాయన్నారాయన. శ్రీ వాసవదా విలేఖరుల గోష్ఠితో పాల్గొనుటకు ముందు నిజాంద్రాబాదులో జరిగిన రైల్వే సిబ్బంది సభలో ప్రసంగిస్తూ సహకార భావాన్ని అలవర్చుకోవలసిందని హితవు చెప్పారు. రైల్వేఉద్యోగుల సాధారణ సమ్మెపట్ల ప్రజలు వ్యతిరేకాభిప్రాయము కలిగి ఉండుట వల్లనే అది విఫలమైనదన్నారాయన. ప్రజల ఆదరాభిమానాలను చూరగొనుటకు నిస్వార్థముగా ప్రజాసేవ చేయాలని రైల్వే పనివారికి వాసవదా విజ్ఞప్తి చేశారు.

రైల్వే ఉద్యోగులు ఉచిత ప్రయాణాల కొరకు కన్‌సెషన్ ప్యాస్‌పద్ధతిని అంగీకరించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నాయని శ్రీ వాసవదా చెప్పారు. ఇది చాల చిన్నసహాయమని దీనిని అంగీకరించుటవల్ల న్యాయంగా అందిరావలసిన భారీ ప్రయోజనాలకు అవరోధ మేర్పడగలదన్న అభిప్రాయాన్ని వెల్లడించారాయన.

నగరానికి ప్రధాని శ్రీ నెహ్రూ రాక

రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి, మేయర్ ప్రభృతుల స్వాగతం

హైద్రాబాద్, జులై 22

భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఈ ఉదయం ఐ. ఎ. ఎఫ్. విమానం "రాజహంస"లో ఇక్కడికి వచ్చారు. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, రాష్ట్రగవర్నరు శ్రీ శ్రీనగేశ్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మేయరు శ్రీమతి కుముదినీదేవి స్వాగతమిచ్చారు,

ప్రధాని శ్రీ నెహ్రూ నగరంలో మకాంచేసి ఉన్న రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు అతిథిగా ఉంటారు. బేగంపేట విమానాశ్రయం వద్ద ప్రధానికి స్వాగతమివ్వడానికయి ఎందరో ప్రజలు పసిపాపలతో సహా వచ్చారు. శ్రీ నెహ్రూ ప్రయాణం చేసిన విమానం 20 నిమిషాలు ఆలస్యముగా బేగంపేట చేరింది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హాజరయిన ప్రముఖులను ప్రధానికి పరిచయం చేశారు. పరిచయాల అనంతరం ప్రధాని శ్రీ నెహ్రూ రాష్ట్రపతితో కలిసి బొలారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు. ఏడుమైళ్ళ మార్గంవెంబడి ఇరుప్రక్కలా జనం నిలిచి జయజయ ధ్వానాలు చేశారు. శ్రీ నెహ్రూ ప్రతినమస్కారం కావిస్తూ వెళ్లారు.

నేడు ప్రధాని శ్రీ నెహ్రూ కేంద్ర ఆంగ్లభాషా సంస్థను సందర్శించారు; సాయంత్రం యాద్గార్ హుసేనీ కుంట ప్రాంతంలో మురికివాడల నిర్మూలన పథకం క్రింద మున్సిపల్ కార్పొరేషన్ నిర్మించిన నూతన వసతి వాడకు ప్రారంభోత్సవం జరిపారు.

మణిపూర్ తొలి శాసనసభ

ఇంఫాల్, జులై 22

మణిపూర్ చీఫ్ కమిషనర్ శ్రీ ఎమ్. రాయ్నా మణిపూర్‌కు ఏర్పరచబడిన తొలి శాసనసభకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ శాసనసభ సీనియర్ సభ్యుడు లాంగ్‌జామ్ ధంబూచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత ధంబూ మిగతా 32 మంది శాసనసభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

రేపు మణిపూరు శాసనసభకు స్పీకర్ డిప్యూటీ స్పీకర్ ఎన్నుకోబడుతారు. మణిపూరు శాసనసభ తొలి సమావేశంలో ప్రసంగిస్తూ మణిపూరులో క్రొత్తగా ఏర్పరచబడిన ప్రజాస్వామిక వ్యవస్థకు సరైన నడవడికలు రేఖల ఇచ్చే బాధ్యత తమపైనున్నదని మంత్రి మండలి సభ్యులపైన పడిందన్నారు. ఈ బాధ్యతను పూర్తి చేయలేకపోయిన చరిత్ర సహింపబోదని సూచించారు.

రష్యాలో గడియారాల తయారీ

మాస్కో, జులై 22

ఇప్పుడు సోవియట్ దేశం పాలుకు 25 మిలియన్ చేతి గడియారాలను తయారీ చేస్తున్నది. ఇది ప్రపంచ ఉత్పత్తిలో 4 వ వంతు. ప్రతియేటా 50 లక్షల గడియారాలు 60 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇవి నాణ్యానికి పేరుపొందేయి.

అమ్మకంపన్ను సవరణ బిల్లుపై సెలక్టుకమిటీ నివేదిక

హైదరాబాద్, జులై 22

అమ్మకంపన్ను కొత్తరేట్లపై రాష్ట్ర ప్రభుత్వానికి సాలీనా మరో రెండు కోట్ల రూపాయల ఆదాయం లభించగలదని ఆశిస్తున్నటుల ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలిపారు.

సాధారణ అమ్మకం పన్ను సవరణ బిల్లుపై సెలక్టుకమిటీ నివేదికను ఆర్థికమంత్రి శాసనసభకు అందచేశారు.

అమ్మకంపన్నుకు సంబంధించిన లెక్కలవివరాల సేకరించడానికి రెవెన్యూబోర్డులో ఒక రీసర్చి విభాగం ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరీఇచ్చిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

తియ్యంమరియు వస్త్ర వ్యాపారంలో అమ్మకం పన్ను తప్పించుకోవడం 40 శాతం కాన్పిస్తున్నదని ఇట్టి అవకాశం తేకుండా క్రొత్త రేట్లు రూపొందించబడినవని రాష్ట్రఆర్థికమంత్రి అన్నారు.

సిద్ధాంతచర్చలు మళ్లీ ఎప్పుడో జరుగుతాయట

మాస్కోనుండి తమ ప్రతినిధివర్గం తిరిగి రాగానే చైనా ప్రకటన

పెకింగ్, జులై 22

చైనా-రష్యాలు తమ సిద్ధాంత విభేదాల చర్చలను మున్ముందు నిర్ణయింపబడగల ప్రదేశంలో నిర్ణీత సమయములో కొనసాగించడానికి అంగీకరించినట్లు నవచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

మాస్కోనుండి చైనా ప్రతినిధివర్గం పెకింగుకు చేరినకొద్దిసేపట్లోనే ఈ ప్రకటన వెల్వడింది. చైనా సూచనపైననే మాస్కో చర్చలు కొంతకాలం విరమించబడినట్లు ఈ ప్రకటనలోఉంది.

జులై 5 నుండి జరిగిన చర్చల్లో అంగీకారధోరణి ఏమీ కనిపించనందున ప్రశాంతముగా ఆలోచించదగిన వాతావరణంలో తరువాత ఎప్పుడైనా చర్చలు కొనసాగించాలని ఉభయ వర్గాలూ భావించినట్లు పాశ్చాత్య వర్గాలవారు ఈ ప్రకటనపై వ్యాఖ్యానించారు.

మాస్కో-పెకింగ్ విభేదాల పరిశీలనకు ప్రపంచ కమ్యూనిస్టుదేశాల శిఖరాగ్ర చర్చల అవకాశాన్నిగాని, చైనా-రష్యా దూషణధోరణి తగ్గగలదన్న సూచననుగాని పెకింగు నిన్నటి ప్రకటనలో వెల్లడించలేదు.

నిన్న మాస్కోనుండి చైనా ప్రతినిధివర్గం పెకింగు చేరగానే విమానాశ్రయములో 5 వేలమంది గుమిగూడి నినాదాలు చేశారు. చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో సేటుంగ్ చైనా ప్రధాని చౌఎన్‌లైలు విమానాశ్రయానికి హాజరయ్యారు.

జెకోస్లోవేకియా ప్రభుత్వ ఆదేశముపై పెకింగుకు పంపివేయబడిన నవచైనా వార్తాసంస్థ విలేఖరికూడా నిన్ననే ప్రేగ్‌నుండి పెకింగు చేరాడు. మరోయిద్దరు చైనా విలేఖరులనుమళ్ళీ జెకోస్లోవేకియాకు రానీయలేదు కూడా. ఇందుకు చైనా ప్రభుత్వము, జర్నలిస్టుల సంఘంకూడా ఆక్షేపణ తెలిపింది.

రాష్ట్రశాసనసభ కార్యక్రమం

హైద్రాబాదు, జులై 22

నేడు ప్రారంభమైన రాష్ట్రశాసనసభ సమావేశం 28వ తేదీన వ్యవసాయేతర భూముల పన్ను బిల్లు పై సెలక్టుకమిటీ నివేదికను చర్చిస్తుంది. జులై 27న అనధికార తీర్మానాలు పరిశీలించ బడుతాయి. ఆదివారం జులై 28న రాజ్యాంగ సవరణ బిల్లుల ధృవీకరణ జరుగుతుంది. ఆ తర్వాత శాసనసభ 29,30,31 తేదీలలో సాధారణ అమ్మకంపన్ను సవరణ బిల్లును మోటార్ స్పిరిట్ అమ్మకంపన్ను బిల్లును పరిశీలిస్తుంది.

త్వరపడండి! త్వరపడండి!!

గొప్ప తగ్గింపు అమ్మకం

10 శాతం నుంచి 25 శాతం వరకు

22-7-63 నుంచి ప్రారంభం

కొలది రోజులు - మాత్రమే

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరంపట్టు చీరలు, గద్వాల, వరయూరు, సేలం, మధుర, కోయంబత్తూరు

మొదలగు అన్ని విధముల చేనేత చీరలపై

బెజుగం వెంకయ్య

(B. Venkiah)

రాష్ట్రపతిరోడ్ - సికింద్రాబాద్

ఫోన్: 72848

శంకర్ శరణ్ అవార్డు 1956 నుంచి అమలు పరచాలని ఆల్వారిస్

విజయవాడ, జులై 22

అఖిల భారత రైల్వేసిబ్బంది సమాఖ్యకు అనుబంధం చేయబడిన దక్షిణ రైల్వే మజ్‌దూర్ యూనియన్ ఆధ్వర్యాన నిన్న ఇక్కడ జరిగిన స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల సమ్మేళనాన్ని సమాఖ్య కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్వారిస్ ప్రారంభిస్తూ శ్రీ శంకర్ శరణ్ అవార్డును 1956 నుంచి అమలు అగునట్లు రైల్వే అధికారులు వెంటనే చర్య తీసుకోవలసిన అవసరమున్నదని అన్నారు. ఈ విధముగా జరిగితే స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌లను ప్రోత్సహించుటకు వారిస్థితిగతులను మెరుగుపరచుటకు వీలుకలుగగలదని ఆయన అన్నారు.

దక్షిణ రైల్వేలోని అన్ని డివిజన్‌లకు చెందిన స్టేషన్ మాస్టర్‌లు, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లు వెయ్యిమందికి పైగా సదస్సుకు హాజరయినారు.

విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ల నిర్మాణానికి సత్వర చర్యలు

విద్యుచ్ఛక్తి, సర్వేకమిటి సిఫారసు

న్యూఢిల్లీ, జులై 22

అఖిలభారత మరియు ప్రాంతీయ విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ల నిర్మాణానికి తక్షణమే చర్యల తీసుకోవాలని ఈ గ్రిడ్‌ల ఏర్పాటువల్ల ముమ్మరమవిద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాల స్థాపనలోను ఇట్టి కేంద్రాల సమన్వయపరచి దేశాభివృద్ధికి పథకాల యేడ లోను సౌకర్యం కలుగు దని విద్యుచ్ఛక్తి మరియు సర్వేకమిటి ఆరునెలల సమావేశంలో సిఫారసు చేయబడింది.

నిర్బంధ పొదుపుపథకానికి బొగ్గుగని కార్మికుల విరాళం

హైదరాబాదు, జులై 22

ముడమర్రి, దెల్లంపల్లి, రామకృష్ణపూర్ బొగ్గుగనుల కార్మికులు నిర్బంధ పొదుపు పథకానికి ఇష్టపూర్వకంగా విరాళం ఇచ్చారని. ఈ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన కార్మిక సంఘాలు చేస్తున్న వ్యతిరేక ప్రచార ప్రభావానికి వారు గురికాలేదని రాష్ట్రకార్మిక మజ్‌దూర్ సంఘ రామకృష్ణపూర్ శాఖ కార్యదర్శి శ్రీ. ఎ రఘురాములు తెలుపుతున్నారు.

(ఎ.ఎన్. ఎస్.)

17 వ వారం
బసంత్ హైదరాబాద్ సెలక్ట్ బుకింగ్స్
అపూర్వ చిత్రాల నిలయం నవయుగ
లవకుశ
కలర్
ఎం.ఎస్.రెడ్డి సమర్పణ
త్రి రోజు 3 ఆటలు
2 మ. 6 గం. 9-45 గం
23 వ వారం:
పుష్ప పిక్చర్స్ వారి:
తాజ్ మహల్
ఈస్ట్‌మన్ కలర్
ప్రభాత్ - హైదరాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
—విజయ రిలీజ్.
10 వ సంయుక్త వారం
శ్రీ ఈశ్వరి ఫిల్మ్స్ వారి
ఆప్తమిత్రులు
రీగల్
లు: 6-00, 9-30
ఈస్టిండియా విమలల.

గోల్కొండ పత్రిక సం॥ ప్రారంభం సాయంత్రపత్రిక నా 12-8 మధ్యాహ్నం 1-0 పత్రిక 12-40 మొ: 2-20 వరకు (శాలివాహన శకము: 1-5-1885) 23-7-1963 మంగళ వారము

"విను యోగివరుఁ డరిష్టము గనుఁగొని యనిశమును యోగగతి యుత సాంఖ్యం బనపాయత నడపుచు నాత్మునిఁ బరముం జేర్చి కాలముం గబళించున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
23 జూలై 1963
మంగళ వారము

దేశ భాషా సమస్యలు

—(o)—

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్రశాఖ రజతోత్సవానికి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో భారతరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారు ప్రారంభోత్సవము జరిపినారు; యీ ఉత్సవానికి కేంద్రప్రభుత్వ దేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి గారు అధ్యక్షత వహించినారు దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ యిరువదియైదు సంవత్సరాల చరిత్రను పూర్తిచేసుకొని యీ నాడు హైదరాబాదు నగరమునందు రజతోత్సవాలను జరుపుకొనడము ముదావహమయిన విషయము. హిందీ భాషా ప్రచారముతో ప్రత్యేకించి దక్షిణ భారత హిందీ ప్రచారసభవంటి సంస్థలతో జాతిపిత బాపూజీకున్న సంబంధాలు గణనీయమైనవి. బలవంతముగా ఒక భాషను నెత్తిమీద రుద్దుట సాధ్యముగాని పని యని, హృదయ పరివర్తనము ద్వారా, ప్రచారము ద్వారా ప్రజల తోడ్పాటుతో మాత్రమే హిందీ భాషకు జాతీయ భాష స్థానము లభ్యము కాగలదని గాంధీజీ దృఢముగా విశ్వసించి యుండిరి. అందుచేతనే గాంధేయ పద్ధతులకు అనుగుణ్యముగా హిందీ ప్రచారసంస్థలు స్థాపించబడినవి. ఎన్నో సంవత్సరాల కిందట, యెంతో దూరదృష్టితో దక్షిణ భారత రాష్ట్రాల లో హిందీ ప్రచార ఆవశ్యకతను గాంధీజీ గుర్తించినారు. ఈనాటికి గూడ కేవలము ప్రచారము ద్వారా మాత్రమే హిందీకి ప్రజల అంగీకారము లభించగలదని మా అభిప్రాయము.

రవీంద్ర భారతిలో దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర శాఖకు ప్రారంభోత్సవము జరుపుచు భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ గారు దేశ భాషా సమస్యలను గూర్చి ప్రస్తావించినారు. జాతీయ అవసరాల దృష్ట్యా హిందీ భాషను, అంతర్జాతీయ అవసరాల దృష్ట్యా ఆంగ్ల భాషను, స్వీయ భావవ్యక్తీకరణ కొరకు మాతృ భాషను నేర్చుకొనవలసిన ఆవశ్యకత కలదని త్రిభాషా సూత్రపు ప్రాముఖ్యతను శ్రీ రాధాకృష్ణగారు ఉద్ఘాటించినారు. భారత రాష్ట్రపతి అభిప్రాయపడినట్లు అధికారికముగా, అనధికారికముగా దేశములో త్రిభాషా సూత్రమునకు సంపూర్ణ ఆమోదము దొరికినదని చెప్పవచ్చును. త్రిభాషా సూత్రమును అనుసరించి మాతృభాషను, ఆంగ్లభాషను, హిందీ భాషను అందరు నేర్చుకొన్నచో దాదాపుగా మనదేశపు భాషా సమస్యలు, వివాదాలు శాశ్వతముగా పరిష్కరించబడగలవు.

ఈ త్రిభాషా సూత్రము పూర్తిగా అమలుజరిగి, మూడు భాషలు నేర్చిన ఒక కొత్త తరము దేశములో రూపుదాల్చడానికి కనీసము రెండు దశాబ్దాల కాలము తప్పక పట్టగలదు. అంతవరకు ఇంగ్లీషు భాషను నిరాటంకముగా అన్ని దశల యందును అధికారికముగా, అనధికారికముగా కొనసాగించవలసి యుండును. అంతేగాని ఇంగ్లీషును పూర్తిగా తొలగించివేసి, ఆ స్థానములో వెంటనే హిందీ భాషను ప్రవేశపెట్టవలెనను అర్థరహిత నినాదాలవలన సమస్యలు మరింత క్లిష్టముగా తయారు కాగలవు. దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర శాఖ రజతోత్సవానికి అధ్యక్షత వహించిన దేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి యిటీవల శాసనముగా రూపొందించిన అధికార భాషా బిల్లును గురించి మాట్లాడుచు క్రమక్రమముగా ఇంగ్లీషుస్థానాన్ని హిందీ భాష ఆక్రమించగలదని, భవిష్యత్తులో హిందీ భాష అధికార భాషగారూపొందుటకు యిప్పటి నుండి తగిన ప్రచారము, ప్రయత్నము జరుపవలసి యున్నదని అన్నారు. ఇంగ్లీషునుండి హిందీకి మార్పు చాల నిదానముగా, ఓపికతో, నిగ్రహముతో జరుగవలసినది గాని తొందరపాటు యెంతమాత్రమును పనికిరాదని మేము మరొకమారు స్పష్టము చేయుచున్నాము. హిందీతోపాటు దేశ భాషలు సైతము సముచితమైన స్థానాన్ని పొందవలసి యుండును; హిందీ మరియు దేశ భాషల అభివృద్ధి కొరకు యెంతో కృషి చేయవలసి యున్నది. కాని హిందీ విషయములో ఉపన్యాసములందు ధ్వనించెడి నిగ్రహము నిజానికి చేతలయందు కనిపించడము లేదు; సర్వీసుకమిషన్ పరీక్షలయందు హిందీ అక్రమముగా జొరబడుచున్నది; హిందీ భాషలో రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించిన అంతర్జాతీయ అంకెలను ఉపయోగించుట జరుగుటలేదు. చట్టాలవలన భాషా సమస్యలు పరిష్కారము కాజాలవు; అన్ని రాష్ట్రాల ప్రజల విశేషించి దక్షిణ భారత ప్రజల యేకగ్రీవ ఆమోదము లభ్యమైననాడే హిందీ భాషను అధికారికముగా ప్రవేశ పెట్టుట మంచిది.

ఉత్తరప్రాంతపు సముద్రాలలో దూర ప్రాచ్యపు పీతల పెంపకం

మాస్కో, జులై 22

దూరప్రాచ్యపు పీతలను ఉత్తర సముద్రాలలో పెంచడానికి సోవియట్ దేశంలో ప్రయత్నం జరుగుతూంది. ఈపడాది కమ్‌చట్కా సముద్రతీరం నుండి 150 ఆడపీతలను బారెంట్స్ సముద్రానికి విమానంలో తెచ్చారు. విమానంలో సముద్రపు నీటితో ఒక కుండీ ఏర్పాటు చేయబడింది.

ఈప్రయత్నానికి పూర్వం చాల పరిశోధన జరిగింది. తూర్పు సముద్రములో పీతల లార్వే (గుడ్లలోంచి బయటికి వచ్చిన పిల్లలు) ఒకరకం నాచు మొక్కలకు అంటుకుని బ్రతుకుతాయని తెలిసింది. బారెంట్స్ సముద్రంలో కూడా అటువంటి నాచు మొక్కలున్నట్లు తెలుసుకుని సోవియట్ శాస్త్రవేత్తలు, దూరప్రాచ్యపు పీతలు ఉత్తరధృవ ప్రాంతంలో బతకగలవనే అభిప్రాయానికి వచ్చారు. ఉత్తరప్రాంతపు పీతలు కూడా తినడానికి దూరప్రాచ్యపు పీతల వలెనే రుచిగా వుండగలవని వారు అభిప్రాయపడుతున్నారు.

భాషా సమస్యకన్న జాతీయ సమైక్యతకే అగ్రప్రాధాన్యం

రాష్ట్రపతి రాధాకృష్ణన్ అభిభాషణ

హైద్రాబాద్, జులై 22

భాషా సమస్య మరియు తదితర సమస్యలన్నింటికన్న భారత జాతీయ సమైక్యత అగ్ర ప్రాధాన్యం వహిస్తుందని రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ అభిభాషించారు,

గతంలో విభిన్న భాషలు ఉండినప్పటికీ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంఘటితత్వం నెలకొని ఉండినదని, మహోత్కృష్టమైన "మహాభారత" గ్రంథరాజము మనజాతి సమైక్యతను ప్రతిబింబించినదని ఆయన పేర్కొన్నారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర శాఖ) రజతోత్సవాలకు రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తూ ఆలోచనలో ఐక్యత, భావాల్లో అవగాహన ఉండనంతవరకు ఎట్టి రాజకీయ లేదా ఆర్థిక ఏర్పాట్లు శాశ్వత పరిష్కారాన్ని సూచించజాలవని రాష్ట్రపతి అన్నారు,

కొంతకాలం వరకు త్రిభాషా సూత్రాన్ని అవలంబించాలన్నారాయన. మానసిక ప్రయోజనాలకు మాతృభాష, జాతీయ ప్రయోజనాలకు హిందీ, అంతర్జాతీయలవసరాలకు ఇంగ్లీషు భాషల అధ్యయనం, చాలా ముఖ్యమైనవని రాధాకృష్ణన్ చెప్పారు.

హిందీ ప్రచార సభవారు దక్షిణాదిలో హిందీభాషా వ్యాప్తికై చేస్తున్న మహత్తర కృషిని రాష్ట్రపతి అభినందించారు. అట్టి ఉత్సాహాన్ని నిరాటంకంగా కొనసాగించాలన్నారు.

సమైక్యతా ప్రాధాన్యంపై ముఖ్యమంత్రి సంజీవరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాన్ని రాష్ట్రపతి ప్రస్తావిస్తూ గతంలో ఎన్నడూ ఐక్యతా భావనను విస్మరించలేదని అన్నారు.

మానవ జాతి ఇంకా శైశవదశలోనే ఉన్నదనీ, ఆధ్యాత్మిక సమున్నతి, ఆత్మ, మనః ప్రవృత్తుల సమన్వయ ప్రాతిపదికపైనే మానవ కోటిప్రగతిని సాధించగలదని రాధాకృష్ణన్ తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ఆహ్వాన సంఘం అధ్యక్షులైన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, పోటీ పరీక్షలలో హిందీయేతర ప్రజలకు తీరనినష్టం కలుగుతుందని కొందరు వెలిబుచ్చుతున్న అనుమానాలను ప్రస్తావించారు. ఏది ఏమైనా దక్షిణభారత హిందీ ప్రచార సభ భారత సమైక్యతను పరిపుష్టం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు.

ఒక విదేశీభాష అనిశ్చిత కాలం వరకు కొనసాగ జాలదనీ, భారత రాజ్యాంగం జాతీయ భాషగాహిందీని ఆమోదించినందున, ఇంగ్లీషు స్థానాన్ని అది ఆక్రమించవలసి ఉందన్నారు.

ఈ విషయంలో ఉత్తరాదివారు దక్షిణాది వారిపట్లసహనాన్నిప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, జాతీయ భాషగా "హిందీ" భవిష్యత్తులో సముచితస్థానం పొందగలదని ఆయన నొక్కి వక్కాణించారు.

మద్రాసు హిందీ ప్రచారసభ కార్య కారిణీ సమితి అధ్యక్షులు శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈ ఉత్సవాలు జయప్రదంకావాలని ఆకాంక్షిస్తూ డా॥ జాకిర్ హుస్సేన్, దామోదరం సంజీవయ్య, సి. రాజగోపాలాచారి, కె. యమ్. మున్షీ ప్రభృతులుసందేశాలు పంపారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి రజతోత్సవ సంచికను ఆవిష్కరించారు.

అతిలాభాపేక్షే ధరల పెరుగుదలకు కారణం

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి ప్రకటన

కాన్పూర్, జులై 22

జీవితావసర వస్తువుల ధరలు విపరీతముగా పెరుగడానికి కారణం వర్తకుల అతిలాభాపేక్ష తప్ప మరేమీ కాదని గత ఆరునెలలలో వ్యవసాయోత్పత్తి దెబ్బతినడం కాని ఉత్పత్తి వ్యయము పెరుగడం కాని జరుగలేదని కేంద్ర ప్రభుత్వ ఉక్కు భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ అభిప్రాయ పడినారు.

ఉత్తర ప్రదేశ్ వ్యాపారస్తుల మండలి 31 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ మధ్య దళారీలు వ్యవసాయోత్పత్తుల తమ చేతులలోకి తీసుకొని కృత్రిమంగా కరువును సృష్టిస్తున్నారని, ధరల పెంచుతున్నారని ఈయదార్థాన్ని యెవరూ కాదనలేరని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

పారిశ్రామిక వర్గం ధరల నిలకడకు ప్రభుత్వానికి తోడ్పడగలనని హామీ ఇచ్చింది. కాని ఈ వాగ్దానాన్ని అరికట్టుటకో వడం లేదు. అందువలన ప్రభుత్వం రంగంలోకి దిగి కఠినచర్యలు తీసుకొనవలసి రాగలదని వీరన్నారు,

మహబూబునగర్‌లో సమాచార కేంద్రము ఆదర్శకృషి

(గొలకొండపత్రిక విలేఖరి)

మహబూబ్‌నగర్, జులై 22

మహబూబు నగరం జిల్లా పౌరసంబంధశాఖవారి ఆధ్వర్యమున గత సంవత్సరము సెప్టెంబర్ మాసములో స్థానిక న్యూ టౌన్‌లో జిల్లా సమాచార కేంద్రము నెలకొల్పబడి అభివృద్ధి ప్రణాళికలకు అనుబంధమగు సాహిత్యాన్ని ప్రచారము గావించుచున్నది.

ఈ కేంద్రములో జిల్లాకు సంబంధించిన పూర్తివివరములు తెలుపుచిత్రపటము ఒకటి తయారు చేయబడినది. ఈతొమ్మిది నెలలలో దాదాపు 12వేల మంది పాఠకులు ఈ కేంద్రానికి వచ్చినట్లు తెలిసినది.

హైద్రాబాద్ కేంద్ర సమాచార శాఖనుండి వచ్చు ప్రచార సాహిత్యాన్ని ఈకేంద్రమునుండి జిల్లాలోగల ఆయా పంచాయతి సమితులకు పంపబడుచున్నవి. ఈమూడుమాసములలో దాదాపుఒకలక్షప్రతులుపంపించినట్లు తెలిసినది.

3 నెలల నుండి జీతాలు పొందని ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖసిబ్బంది

ఖమ్మం, జులై 22

ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బందికి గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వబడలేదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

సూర్యంపాడు ఫ్యూను సాయిక్ దాదన్ ఈ పరిస్థితిని పురస్కరించుకుని నిరాహారదీక్ష వహించనున్నట్లుతెలుస్తున్నది. [ఎ. ఎన్. ఎస్]

జేబులోపట్టే రిఫ్రిజిరేటర్

మాస్కో, జులై 22

జేబులో పెట్టే చిన్న రిఫ్రిజిరేటర్ లెనిన్‌గ్రాడ్‌లో డిజైన్ చేయబడింది. దాని బరువు 15 గ్రాములు.

ఈ రిఫ్రిజిరేటరుకొద్దిసెకండ్లలోనే ఒక పదార్థం యొక్క ఉష్ణోగ్రతను జీరోకుదిరిగువ50-60 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు తగ్గించి చాలసేపు ఉంచగలదు. దీనికి విద్యుచ్ఛక్తి అక్కరలేదు. వాయువును విస్తృతం చేయగా అది చల్లబడుతుందనే సూత్రంమీద పనిచేస్తుందది. దీనిని ఎలెక్ట్రానికు ఇంజినీరింగులోనూ, వైద్యం మైక్రోబియాలజీలో ఉపయోగించవచ్చును.

డెమాస్కస్‌లో మరికొందరు సైనికాధికారులు హతం

బీరుట్, జులై 22

నిన్న డెమాస్కస్ ఖైదులో సిరియాకు చెందిన 5గురు మిలిటరీ అధికారులు, ఇద్దరు సివిలియనులు కాల్చి చంపివేయబడ్డారు. వారికి మిలిటరీ కోర్టు ఉరి శిక్షవిధించింది.

సిరియాలో గతవారంలో సంభవించిన విఫల విప్లవం ఫలితంగా ఇప్పటికి 27 మంది హతమార్చబడ్డారు. వారిలో 14 గురు సివిలియనులున్నారు, ఒక స్త్రీ కూడాఉంది. మరో 13 గురు సైనికాధికారులు కూడా హతమయారు.

మరో సైనికాధికారికి 5 సంవత్సరాలకాయకష్టపు శిక్ష విధించారు.

ఇంకా కోర్టు మార్షల్ సాగుతున్నది.

సింహళ విశ్వవిద్యాలయాలలో భారత విద్వాంసుల ఉపన్యాసాలు

న్యూఢిల్లీ, జులై 22

సింహళ విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసాలిచ్చేందుకు భారతప్రభుత్వ శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక, వ్యవహారాల మంత్రిత్వశాఖ సాంస్కృతిక కార్యక్రమంక్రింద కలకత్తా విశ్వవిద్యాలయంలో పురావస్తు శాఖ ఆచార్యులు, శ్రీ ఎస్. కె. సరస్వతి పదిదినాలపర్యటనపై సింహళం వెడుతున్నారు.

శ్రీ జోగినాథ ఆలయం గుట్ట వద్ద స్పటికాలు

(మా విలేఖరి)

జోగిపేట, జులై 22

జోగిపేటకు చెందిన శ్రీ జోగినాథ దేవాలయ గుట్టపై స్థానికపంచాయతీ సమితి భవన నిర్మాణము జరుగుచున్నది. ఈభవన నిర్మాణానికై గజం లోతు, అంతే వెడల్పుగల పునాదులు త్రవ్వగా అక్కడ అందమయిన గాజు సంకలు బయట పడుచున్నవి. చాలకాలం క్రితం శ్రీ జోగినాథ దేవాలయాన్ని నిర్మించిన సమయంలో ఇదే విధంగా గాజు పలకలు కనపడినట్లు ఇక్కడ అనుకోవడం కద్దు. నిజాం నవాబు పాలన రోజులలో ఈ గుట్టను అమ్ముమని ఆంగ్లేయులు నిజాంతో బేరమాడినట్లు వాడుక. ఈ ప్రాంతంలో వజ్రవైఢూర్యాలు ఉన్నాయని, దీనికి వైద్రాంత పర్వతమన్న పేరు కలదని స్థానిక పరిశీలకులు, పాత తరమువారు భావిస్తున్నారు. జోగిపేటచుట్టూ ఈ పర్వత వరుసలు ఆవరించిఉన్నవి. ఈ స్థలంలోనే శ్రీ జోగినాథుని ఆలయము విరాజిల్లుతున్నది. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పాడ్యమి మొదలు 7 దినములవరకు జరిగే ఉత్సవాలకు వేలాదిభక్తులురావటమున్నది.

కర్నూలులో శ్రీ చతుర్వేది

కర్నూలు, జులై 22

కేంద్ర పంచవర్ష ప్రణాళిక ప్రచార శాఖా ఆధ్వర్యాన శ్రీ చతుర్వేది [పరిశీలనా సంఘం] కర్నూలుకు వచ్చిన సందర్భంలో జిల్లాకలెక్టరు కార్యాలయములో స్థానిక విద్యాసంస్థల ప్రతికాప్రతినిధులు; యితర సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేసి పంచవర్ష ప్రణాళిక ప్రచారమును పల్లెలకు ప్రజల కుపయోగపడేందుకు కావలసిన అవసరాలనుగురించి చర్చించారు.

ఈ సమావేశంలో కలెక్టరు శ్రీ ఆర్. గోవర్, వర్సనల్ అసిస్టెంటు శ్రీ బి. నరసింగరావు, శ్రీ వి. శ్రీపతిరావు, వెంకటేశ్వర్లుగుప్త, వై. సుబ్రమణ్యం, శ్రీమతి జానకమ్మ, శ్రీ రామచంద్రన్ [హిందూ] శ్రీ ఎం. హనుమంతరావు, సి. కృష్ణస్వామి, ఆర్. వి. శేషాద్రి, జి. కృష్ణమూర్తి, హరిహరరావు, ఎన్. వుల్లారెడ్డి, శ్రీమతి హేమలత హాజరైనారు.

(స్వ. వి.)

అల్లురాయ్‌శాస్త్రి వైదొలగాలనే మరోలేఖ

ఢిల్లీనుండి ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తచే జారీ

లక్నో, జులై 22

యు.పి. ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త ప్రస్తుతం ఢిల్లీలో కాంగ్రెసు హైకమాండుతో యు.పి. మంత్రివర్గ రాజకీయాలనుగురించి చర్చలు జరుపుతున్నారు. నేడు ప్రధాని శ్రీ నెహ్రూ హైద్రాబాద్‌కు బైలుదేరి వెళ్ళారు కావున నిన్నటి రోజు గుప్త ప్రధానిని కలిసి రాష్ట్రరాజకీయాలుచర్చించారు.

శ్రీగుప్త ఢిల్లీనుండి యు.పి.అటవీ శాఖమంత్రి శ్రీ అల్లురాయ్ శాస్త్రికి, ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠికి లేఖలు వ్రాశారు కూడా. ప్రత్యేక వార్తావాహకునిద్వారా యీ లేఖలు ఇక్కడ అందజేయబడ్డాయి.

శ్రీఅల్లురాయ్‌శాస్త్రికి శ్రీగుప్త గత వారం దినాల్లో మూడు లేఖలు వ్రాశారు. ఈ లేఖలో కూడా ఆయన రాజీనామా చేయాలన్న డిమాండునే తిరిగి వెల్లడించినట్లు భావిస్తున్నారు. శ్రీ అల్లురాయ్‌శాస్త్రి పైగల ఆరోపణలను ఖండిస్తూ ఢిల్లీకి వెళ్ళిన రాయబారవర్గం తెలిపిన అంశాలకు జవాబు లేఖవంటిదని శ్రీ త్రిపాఠికి వ్రాసినట్లు తెలుస్తున్నది.

సింహళ కమ్యూనిస్టు పార్టీలో చైనా వర్గం

కొలంబో, జులై 22

కొలంబో సమీపాన నిన్న సాయంత్రం ఒక కమ్యూనిస్టు ర్యాలీ జరిగిన సందర్భంగా స్టాలిన్ చిత్రపటం ప్రముఖంగా ప్రదర్శించబడింది. స్టాలిన్‌ను రష్యా ప్రధాని కృశ్చేవ్ నిరసించడం ప్రారంభమైన తర్వాత ఇలా కమ్యూనిస్టు సభలో స్టాలిన్ చిత్రం కనిపించడము ఇదే ప్రథమం.

కొచికాడే అనుచోట ఈ కమ్యూనిస్టు మహాసభను యూత్‌లీగ్ వారు ఏర్పాటు చేశారు. సింహళ కమ్యూనిస్టు పార్టీలోని చైనా అనుకూలవర్గ ప్రముఖుడుగా భావించబడే శ్రీ ఎన్. షణ్ముగ స్థానం ఈ సభకు అంతకు ముందు జరిగిన ఊరేగింపునకు నాయకత్వం వహించారు.

ఆంధ్రప్రదేశ్‌కు నవశకోదయం

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను ప్రారంభించుకుంటున్నందుకు శ్రీ బ్రహ్మయ్య హర్షం

హైద్రాబాదు, జులై 22

శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణంతో మన ఆంధ్రలో నవయుగం ప్రారంభము కానున్నది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈనెల జులై 24, 26 తేదీలు సువర్ణాక్షరాలతో లిఖించదగినవి అని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పారిశ్రామికంగా వెనుకబడ్డ మన రాష్ట్రంలో పరిశ్రమలకు మూలమైన విద్యుచ్ఛక్తిని అధికోత్పత్తి చేయగల శ్రీశైలంవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు ఈనెల 24వ తేదీన కొన్ని పరాలుగా శిల్పిపిస్తేయబడ్డ తెలంగాణా ప్రజల ఆకాంక్షతీర పోచంపాడు ప్రాజెక్టుకు ఈనెల 26వ తేదీన మనప్రధాని పండితజవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణంతో పారిశ్రామికముగా వెనుకబడ్డ మన రాష్ట్రానికి ప్రత్యేకించి అన్నివిధాలా వెనుకబడ్డ తెలంగాణాకు ఉజ్జ్వలభవిష్యత్తు వున్నదని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆశించారు.

శ్రీశైలము వేదయుగమున ఋష్యాశ్రమము, బౌద్ధ యుగమున విహారం, శంకర యుగమున శైవ క్షేత్రము, బసవయుగమున జంగమ మఠము. నిన్న మొన్నటిదాకా శిథిల క్షేత్రము. శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణ ఆలోచనలు మొదలయిననాటినుండి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమాలు పెద్దఎత్తున ఘనముగా, చురుకుగా కొనసాగుచున్నవి. ఈ పునరుద్ధరణ కార్యక్రమం పూర్తి అయిన పిదప దేవాలయం తిరిగి తన పూర్వప్రాభవాన్ని మించిపోగలదని శ్రీ బ్రహ్మయ్య ఆశించారు.

శ్రీ బ్రహ్మయ్య తమ ప్రకటనలో ఇలా వివరించారు:

తరతరాలుగా జనసామాన్యానికి ఆధ్యాత్మికజ్యోతి ప్రసరింపజేసిన ఈ శ్రీశైలమల్లికార్జున, సన్నిధిలోనే వేరొక నవీన దేవాలయం (శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు) వెలసి ఆంధ్రదేశంలోని మారుమూల గ్రామాలలో నివసించే ప్రజానీకానికి సహితం వెలుగును ప్రసాదించనుండుట మరియు ఆనాడు యుద్ధరంగానికి బయలుదేరి మొక్కవచ్చిన వీరశివాజీచేతికి కత్తి ప్రసాదించి దీవించి పంపిన దేవి శ్రీమతాంబ ఈనాడు దారిద్ర్యముపై మనం ప్రకటించిన యుద్ధానికి అవసరమైన ఆధునికాయుధం విద్యుచ్ఛక్తిని ప్రసాదించికీర్తిపెంచుట భగవన్నిర్ణయం తప్ప మరేమీకాదు.

ఆంధ్రదేశం నుండి ప్రవహించు రెండు పవిత్రమైన మహానదులు కృష్ణా గోదావరీ నదులపై నిర్మించే మూడు గొప్ప ప్రాజెక్టులు 1. నాగార్జున సాగరం, 2. శ్రీశైలం, 3. పోచంపాడు ప్రపంచ ప్రఖ్యాత పురుషుడు, మన ప్రియతమ ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేయు మహాభాగ్యం లభించుట మన ఆంధ్రుల ప్రత్యేక అదృష్టం.

స్వాతంత్ర్య సముపార్జన తరువాత ఉమ్మడి మద్రాసురాష్ట్రంలోనున్నంత కాలం ఆంధ్రుల ఉపయోగం నిమిత్తం చెప్పుకోతగ్గ ప్రత్యేక ప్రాజెక్టును నిర్మించుకోజాలక బాధ పడుచున్న ఆంధ్రరైతాంగానికి భారతదేశము మొత్తంమీద వేళ్ళపై లెక్కించదగ్గ గొప్పప్రాజెక్టులు ఆరు. 1. నాగార్జున సాగరం, 2. ప్రకాశం బారేజి, 3. తుంగభద్రఎగువకాలువ, 4. సీలేరు, 5. పోచంపాడు, 6. శ్రీశైలం మొదలగు వానిని తన శక్తిసామర్థ్యాలతో పట్టుదలతో సాధించి నిర్మాణాన్ని కొనసాగింప జేయుచున్న మన కాంగ్రెసు ప్రభుత్వం ముఖ్యముగా మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు అభినందనీయులు.

కర్నూలు జిల్లాలో శ్రీశైలమల్లికార్జున దేవాలయ సమీపములో 35 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడబోవు శ్రీశైలం హైడ్రోఎలక్ట్రికు ప్రాజెక్టు పూర్తి ఉత్పత్తి శక్తి దాదాపు 7,70,000 కిలోవాట్లదాకా యుంటుంది. కాని ప్రథమ దశలో 1,10,000 కిలోవాట్ల శక్తిగల మూడు జనరేటర్లను స్థాపించుట ద్వారా 3,80,000కిలోవాట్ల ఉత్పత్తి చేయగలదు. మూడు సంవత్సరాల కొద్దికాలంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తియై సత్వరఫలితాలను ఇవ్వగలదని ఆశించుచున్నాము.

భారతదేశ విస్తీర్ణంలో అయిదవ స్థానం జనాభాలో నాల్గవస్థానం ఆక్రమించుకొనియున్నప్పటికిన్నీ పరిశ్రమలకు కొనవలసిన ఖనిజసంపద కొల్లలుగా యున్నప్పటికిన్ని మన రాష్ట్రములో పరిశ్రమలు స్థాపించబడకపోవడానికి ముఖ్యకారణం కావలసినంత విద్యుచ్ఛక్తి చౌకగా లభించకపోవడమే. శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణంతో భావిలో ఇటువంటి అవరోధాలు తొలగిపోగలవనియు ఆంధ్రదేశములో అనేక భారీ పరిశ్రమలు స్థాపించబడగలవనియు ఆశించవచ్చు.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభము నాటికి మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉపయోగం తలసరి 2-5 ఉండగా ప్రథమప్రణాళిక ముగిసేనాటికి 7 యూనిట్లకు మరియు రెండవప్రణాళిక ముగిసేనాటికి 15 యూనిట్లకు పెంచుకొని మూడవ ప్రణాళికలో దీనిని తలసరి 40 యూనిట్లదాకా పెంచుకోవలయునని ప్రయత్నించుచున్నాము. ప్రథమ ప్రణాళిక ప్రారంభంనాడు మన రాష్ట్రములో

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యాదర్శి కార్యాలయం

తేది: 20-7-68.

దిగువ పేర్కొనబడిన అంశముల చర్చించుటకు గాను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశము చారుమహాలోని కార్పొరేషన్ హాలులో 30-7-1968 మంగళవారం సా॥ 3-00 గం. జరుపబడును:-

1. 1968 మే 31, జూన్ 10, 20, 25, 26, 27 తేదీలు మరియు జులై 19 నాటి సభా చర్యల ధ్రువీకరణ.
2. ప్రశ్నలు.
3. స్టాండింగ్ కమిటీ సభ్యుల నియామకం గురించి మున్సిపల్ కార్యదర్శి నోటు.
4. కార్పొరేషన్ ప్రాతినిధ్యపు ఫండ్స్‌నుండి హైదరాబాద్ క్లబ్ అసోసియేషన్‌కు రు. 500/- మంజూరీ శ్రీ దేవేంద్రపురి గోస్వామి కౌన్సిలర్‌పైన ప్రభుత్వ ఉత్తర్వులు.
5. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాద్‌లోని స్థలం అమ్మకమునకు శ్రీ బాబయ్య మరియు లక్ష్మయ్య దరఖాస్తు.
6. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, అర్గనైజేషన్ మరియు మెథడ్స్ గురించి ఎమ్ సి పెన్ నెం. 4/62-2 ఎ అండ్ ఎమ్ తేది. 16-4-63 ప్రకారం కమీషనర్ చర్యలు- ప్రకటనపన్ను మరియు ప్రచారం, విచారణల శాఖల రిఆర్గనైజేషన్ ఉత్తరువులు జారీ చేయుట.
7. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 55 (1956 హైద్రాబాద్ చట్టం నెం. II) హక్కుల ప్రతిపాదన గురించి ఎమ్.సి.పెన్. నెం. 2659/III/సిటి/63 తేది. 9-4-63 ప్రకారం కమీషనర్ చర్యలు- మున్సిపల్ కమీషనర్‌కు వున్న హక్కులను వాల్యుయేషన్ ఆఫీసర్లకు వర్తింపజేయుటకు ఉత్తర్వుల జారీకోటు.
8. లా మరియు లేబర్ కమిటీ తీర్మానం. దరఖాస్తు సమూనా రిఫండ్ బైలాస్ గురించి.
9. నగరంలో చక్కెర కొరత అక్రమ వ్యాపారులపైన కఠినచర్య తీసుకొనుట గురించి శ్రీ దేవేంద్రపురి గోస్వామి కౌన్సిలర్ తీర్మానం.
10. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉర్దు, తెలుగు తెలిసిన ఆఫీసర్ల ప్రతిపాదనకు ప్రభుత్వాన్ని కోరుటకు శ్రీ మహమ్మద్ అహమద్ కౌన్సిలర్ ప్రతిపాదన.
11. దేవాదాయముపై పన్ను హెచ్చించుట గురించి శ్రీ షేక్ మహమ్మద్, కౌన్సిలర్ ప్రతిపాదన.
12. డబీర్‌పురా రైల్వేగేటు క్రింద అండర్ గ్రౌండ్ రోడ్ నిర్మాణం గురించి, శ్రీ సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసి ప్రతిపాదన.
13. నీటి సరఫరా అసంతృప్తిని గురించి శ్రీ సిరాజుద్దీన్ కౌన్సిలర్ ప్రతిపాదన.
14. విధి దీపాల మూసివేయుట గురించి శ్రీ సిరాజుద్దీన్ కౌన్సిలర్ ప్రతిపాదన.
15. నగరవాసులకొఱకు కన్స్యూమర్స్ కోఆపరేటివ్ సొసైటీ ప్రారంభించుట గురించి శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్ కౌన్సిలర్ ప్రతిపాదన.
16. హైదరాబాద్, సికింద్రాబాద్‌లను ఒకేపోస్టల్ ప్రాంతంగా తీర్మానించుట గురించి శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్, కౌన్సిలర్ ప్రతిపాదన.
17. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్ స్వాధీనపరుచుకొన్న (మారేడపల్లి) నెహ్రూ నగర్ లోని ఇంటి నెం. 150 కి సెలకిరాయ నిర్ణయించుట.
18. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వాహనములు మోటార్ కార్లు కొనుట (అంబాసిడర్స్ మొదలగునవి)
19. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యునాని డిస్పెన్సరీ నియామకం-తఖ్లీఫ్-తబీబా అభ్యర్థుల ఎన్నిక.
20. స్టాండింగ్ కమిటీ తీర్మానం: రాంగోపాల్ పేటలో ఇంటి నెం. 2-4-148 మరియు 2-4-149 ల మధ్యన గల రోడ్ మూసివేయుట మరియు రోడ్ మూసివేయబడుటవల్ల లభించే స్థలమును శ్రీమతి వై. రాజమ్మ భర్త వై. ఆంజయ్య మరియు శ్రీ గోపికిషన్ మలానికి మంజూరీచేయుట.
21. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ వర్క్‌షాప్ మరియు స్టోర్స్- రిఆర్గనైజేషన్- అసిస్టెంట్ ఇంజనీర్ పదవి కల్పించుట.
22. స్టాండింగ్ కమిటీ తీర్మానం: న్యూ బోయ్‌గూడ, సికింద్రాబాద్, మారుతివీధి నెం. 4122 శ్రీ జి. బాబూరావుకు స్థలం కౌలుగురించి.
23. స్టాండింగ్ కమిటీ తీర్మానం: 3 మాసములకు ప్రత్యేకస్టాఫ్ నియామకం ద్వారా మాజీ జాగీర్దార్ల నుండి నిల్వబాకీల వసూలు గురించి మంజూరికోరుట.
24. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ అకౌంట్స్ సూపరింటెండెంట్ శ్రీ పి. రామచంద్రరావు, రిటైరయినందున ఆ ఖాళీలో అఫిషియేటింగ్ ఏర్పాటు గురించి.
25. స్టాండింగ్ కమిటీ తీర్మానం: టైపోగ్రాఫర్ల నియామకం వరకు సర్వసభ్య సమావేశపు సభాచర్యల తీసుకునే వ్యక్తులకు ప్రతిఫలం చెల్లించుట.
26. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పన్నులు - ఆస్తిపన్ను ఆస్తుల రిఅసెస్‌మెంట్ - అదనపు స్టాఫ్ నియామకం.
27. స్టాండింగ్ కమిటీ తీర్మానం: మేయర్స్ వరద నిరోధక సంఘం మేనేజింగ్ కమిటీ తీర్మానానికి గౌరవనీయ మేయర్ నుండి లేఖ.
28. స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఆస్ఫాల్టురోడ్ వేయుటకు మెషినరీ కొనుట, స్టాఫ్ నియామకం.
29. స్టాండింగ్ కమిటీ తీర్మానం: కార్వాన్ సాహులోని మున్సిపల్ స్థలము కేటాయింపునకు శ్రీ రమేష్ ప్రసాద్ తన తండ్రిఅయిన శ్రీ కిషన్ ప్రసాద్ ద్వారా పంపిన దరఖాస్తు.
30. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సికింద్రాబాద్ గొల్లగూడలో ఇంటి నెం. 7877 మరియు 7878 విస్తరణకు స్థలం కౌలు.
31. స్టాండింగ్ కమిటీ తీర్మానం: శ్రీ మల్లేశంకు పాఖానాయత్ గంజ్‌లో ఇంటి నెం. 14-4-211 వెనుక ప్రక్కనగల మున్సిపల్ స్థలం కేటాయింపు.
32. స్టాండింగ్ కమిటీ తీర్మానం: చౌకధర ఆస్పత్రి ప్రారంభం సందర్భంలో స్టాండింగ్ కమిటీ మరియు హెల్తుకమిటీ సంయుక్త తనిఖీ.
33. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పన్నులు - హైద్రాబాద్, సికింద్రాబాద్ డివిజనులో ఒకే రకమైన రేటులో ఆల్రి గేటరీ డ్రైనేజిపన్ను, లెవి.
34. లా అండ్ లేబర్ కమిటీ: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిమాండ్, ఎంప్లాయీస్ యూనియన్ రద్దువరచు అగ్రిమెంటు- మధ్యవర్తి నియామకం.
35. హెల్తు కమిటీ తీర్మానం: గౌలిగూడ బస్‌డిపోవద్ద శ్మశాన భూమిని మూసివేయుటకు శ్రీ ఎమ్. ఈశ్వరయ్య అభిప్రాయాన్ని ప్రతిపాదించుట.
36. లా అండ్ లేబర్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 55 చట్టాన్ని అమలు పరచుటకు మార్పుల గురించి శ్రీ నరసింహం ఐ. ఎ. ఎస్. సిఫారసుల గురించి.
37. వర్క్సుకమిటీ తీర్మానం: సుల్తాన్‌బజార్ క్లాక్‌టవర్ చౌరస్తానుండి కాచిగూడ చౌరస్తావరకు (ఖడీచావిడి పోలీస్ స్టేషన్ ఎదుట) రోడ్డుకు వీర్ సావర్కార్ రోడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు శ్రీ బి. ఎస్. దేశ్‌పాండే దరఖాస్తు గురించి.
38. లా అండ్ లేబర్ కమిటీ; హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిటీలు-తోటి కార్పొరేషన్ల వివిధ కమిటీల గురించి వివరములు మరియు వాటి హక్కుల సేకరించుట.
39. లైసెన్సు మార్కెట్స్ మరియు చౌకధరల షాపులకమిటీ తీర్మానం: జైల్ విధిలో మున్సిపల్ గోదాం నెం. 5లో కారప్పొడిమిల్లు నడుపుటకు శ్రీ మల్లయ్యకు లైసెన్సు మంజూరి.
40. శ్రీ అజిత్‌సింగ్ ఐ. ఎ. ఎస్; శ్రీ లోకనాథం ఐ. ఎ. ఎస్. పదవుల గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు.
41. హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌పై శ్రీ నరసింహం ఐ.ఎ.ఎస్ రిపోర్టు గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు.
42. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చౌకధరల షాపుల ఎస్టాబ్లిష్‌మెంట్ శ్రీ లలితాంప్రసాద్ అసిస్టెంట్ ఆక్సాయ్ సూపరింటెండెంట్‌ను చౌకధరషాపులశాఖనుండి ఆక్సాయ్ సెక్షన్‌కు తిరిగివంపుట మరియు లైసెన్సుశాఖ సూపరింటెండెంట్ శ్రీ నారాయణ్‌దాస్ గౌడ్‌ను చౌకధరలషాపులశాఖ ఇన్‌చార్జిగావేయుట- అదనపు ప్రతిఫలం కోరుట గురించి మున్సిపల్ కమిషనర్ నోటు.
43. స్థానిక స్వయంప్రభుత్వ ఎన్నిక (4) ఆలిండియా ఇనిస్టిట్యూట్‌కు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ప్రతినిధుల గురించి కమిషనర్ నోటు:-
44. మేయర్ ద్వారా కమిషనర్ ప్రభుత్వం మధ్య ఉత్తరప్రత్యుత్తరముల ఏర్పాటు గురించి మున్సిపల్ కమిషనర్ నోటు:
45. మురుగు శుభ్రపరచుట- ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం మరియు ప్రభుత్వ పరిశీలనలగురించి మున్సిపల్ కమిషనర్ నోటు:-
46. ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం సిఫార్సు కాపీలపంపుట గురించి మున్సిపల్ కమిషనర్ నోటు:
47. వరకట్నాల బిల్లు అమలుకు ప్రభుత్వాన్నికోరుటకు శ్రీ మహమ్మద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
48. నగరంలో విద్యుత్, నీటిసరఫరా సరిపోని ఏర్పాటుగురించి శ్రీ జగజీవన్ ప్రసాద్ జైస్వాల్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
49. ప్రతి మున్సిపల్ నియోజకవర్గంలో కన్స్యూమర్ కోఆపరేటివ్ స్టోర్స్ ప్రారంభమునకు మరియు మున్సిపల్ చౌకధర ధాన్యపు షాపుల తగ్గింపు గురించి ఉత్తరువు రద్దుచేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుటకు శ్రీ జహందర్ అలీఖాన్ అఫ్సర్, మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
50. డబీర్‌పురా గేటునుండి రైల్వేస్టేషన్ వరకు గల రోడ్‌కు లేట్ అహమద్ హుసేన్ పేరు పెట్టుట గురించి శ్రీ మహమ్మద్ అహమద్ కౌన్సిలర్ ప్రతిపాదన.
51. కార్పొరేషన్ సర్వసభ్య తీర్మానముల అమలుపరచినవి, లేనట్టి వాటి జాబితా సప్లయిగురించి శ్రీ మహమ్మద్ అహమద్ కౌన్సిలర్ ప్రతిపాదన.
52. రాజకీయ బాధితుల సహాయానికి మరో అవకాశం యిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుటకై శ్రీ కె. వి. పండరినాథ్ కౌన్సిలర్ తీర్మానం.
53. రామ్‌కోట్ చౌరస్తాకు పొయ్యే నజీబ్‌ఖాన్ రోడ్‌పైన సి. సి. రోడ్ నిర్మాణం గురించి శ్రీ కె. ఎ. పండరినాథ్ ప్రతిపాదన.
54. ఆర్. టి. సి. బస్ చార్జీల హెచ్చింపు ప్రతిపాదన గురించి శ్రీ సిరాజుద్దీన్, కౌన్సిలర్ ప్రతిపాదన.
55. ప్రభుత్వంచే నిర్ణయించబడిన రేట్లకు, ఆహారధాన్యములు, చక్కెర సరఫరాకు ఏర్పాట్లుచేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుటకై శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్ కౌన్సిలర్ ప్రతిపాదన.

కార్యదర్శి.

సెంట్రల్ డ్రామా ట్రూప్ ప్రదర్శించిన ధర్మశాల అను హిందీ నాటకాన్ని రాష్ట్ర గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ తిలకించారు.

నగరంలో 5 హిందీ నాటక ప్రదర్శనాలు

ధర్మశాల నాటకానికి శ్రీగోపాలరెడ్డి ప్రారంభోత్సవం

హైద్రాబాదు, జులై 22

గాంధీభవన్ ఆడిటోరియంలో మొన్నరాత్రి ప్రదర్శించిన ధర్మశాల అనే హిందీ నాటక ప్రదర్శనానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.ఎం. శ్రీనగేశ్ అధ్యక్షత వహించారు. గవర్నర్ సతీమణి శ్రీమతి రాజకుమారి శ్రీనగేశ్ కూడ నాటకానికి విచ్చేశారు. కేంద్ర సమాచార ప్రసారశాఖలోని సంగీత నాటక విభాగం ఆధ్వర్యాన ఈ నాటకం ప్రదర్శించబడినది.

కేంద్ర సంగీత నాటక విభాగం యాజమాన్యాన ఈ తెలాఖరువరకు ప్రదర్శించబడే 5 నాటకాలలో యిది ఒకటి.

విభాగం డైరెక్టర్ లెఫ్టినెంట్ కర్నల్ శ్రీ హెచ్. వి. గుప్త అతిథులకు స్వాగతంచెబుతూ ఈ నాటకాల్లో పాల్గొనే నటీనటులు కేంద్ర నాటక బృందంగా 1959 లో ఏర్పడి వారు ఇంతవరకు జమ్మూ-కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, యు.పి. మొదలైన రాష్ట్రాలలో నాటక ప్రదర్శనాలిచ్చారన్నారు. ప్రజలలో జాతీయ సమైక్యతను పెంపొందించుటకై ఈ బృందం ఏర్పాటు చేయబడిందన్నారాయన.

ఈ నాటక బృందం హిందీ భాషేతర రాష్ట్రాలలో 50 రోజులపాటు పర్యటించుటకై ఢిల్లీనుంచి బయలుదేరి ఇక్కడికి వచ్చింది. ఈనెల 30 న ఇక్కడినుంచి బెంగుళూరుకువెళ్ళి వచ్చే నెల 4 నుంచి 15 వరకు బెంగుళూరులోను, 16 నుంచి 18 వరకు మైసూరులోను నాటక ప్రదర్శనాలిస్తుంది.

ఈ నాటకంలో బెంగాలీ, మద్రాసు, పంజాబీ కుటుంబాల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు వారి జీవితాల వ్యత్యాసాలు, జీవితాలలో ఎదురైన క్లిష్టసమస్యలను యెదుర్కొనుటకు వారనుసరించిన సమైక్యతాదృష్టి పరాకాష్ఠనందుకొన్నాయి. పంజాబీ తల్లి పాత్రను తెలుగు బాలిక, బెంగాలీ బాలిక పాత్రను ఒకమద్రాసీ, మద్రాసీ పాత్రను ఒక యువ పంజాబీ పోషించి ధర్మశాల నాటక ప్రదర్శనాన్ని రక్తి కట్టించారు.

కేంద్ర సంగీత నాటక విభాగము ఏర్పాటుచేసిన 5 హిందీ నాటక ప్రదర్శనాలకు కేంద్ర సమాచార ప్రసార శాఖలమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి గతరాత్రి గాంధీభవన్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవం చేశారు. డా॥గోపాలరెడ్డి ప్రసంగిస్తూ ఈనాటక బృందాలు హైద్రాబాదు తదితర దక్షిణ ప్రాంతీయ రాష్ట్రాలను పర్యటించుట మిదే మొదటి పర్యాయమన్నారు. ఈ విధంగా శక్తిమంతమైన నాటకాలను ప్రదర్శించే నాటక బృందాలను ప్రజలు ప్రోత్సహించవలసిన అవసరమెంతైనా వున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారాయన.

రాష్ట్రమంత్రి డా॥ఎం. చెన్నారెడ్డి 5 హిందీ నాటక ప్రదర్శనాల ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ హైద్రాబాదుకు అత్యవసరమైవున్న ఆరు బయలు నాటక రంగస్థలం నిర్మించుటకు కావలసిన సొమ్మును మంజూరు చేయవలసిందని కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వశాఖకువిజ్ఞప్తిచేశారు.

కార్యక్రమం ప్రారంభంలో లెఫ్టినెంట్ కర్నల్ హెచ్.వి. గుప్తముఖ్యతిథికి స్వాగతం చెప్పారు.

కేంద్ర సంగీత నాటక విభాగము ఆధ్వర్యాన నగర లో 10రోజులపాటు హిందీ నాటకాలు ప్రదర్శించబడతాయి.

రాష్ట్రంలో సహకార సేద్యపథకాలు

సమూనా ఉత్పత్తి ప్రణాళికల కొరకు పరిశీలకబృందం పర్యటన

హైద్రాబాదు, జులై 22

రాష్ట్రంలో సహకార సేద్యపథకాలను చేపట్టుటకు అవసరమయ్యే సమూనా ఉత్పత్తి ప్రణాళికలను రూపొందించుటకు ఒక అధికార అనధికార బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేసింది. ఈ బృందములో యీ క్రిందివారు సభ్యులుగా నియమితులైనారు. శ్రీయుతులు ఐ. సాంబశివరావు, సీతారామయ్య, ఎం. ఎస్. రామనాథరావు వీరు గత రెండు రోజులలో మంకల్, పోచంపల్లి ప్రాంతాలలో పర్యటించి అక్కడి సొసైటీల పరిస్థితులను పరిశీలించారు.



హైదాబాద్-ఎ

బుధవారం జులై 24

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 కర్ణాటకసంగీతం, 7-45 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సింగరాజు సూర్యనారాయణరాజు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నతపాఠశాలలకు, నక్షత్రాలు ప్రసంగము, బృందగానం, నేటి పరిస్థితి ప్రసంగము, 12-10 పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము, ఈపాట వినండి మావారికి శుద్ధంగా ట్రాన్స్ఫర్ అయింది ప్రసంగం వంటింటి ముచ్చట్లు పున్నాగవరాళి, మాటామంతి, మంగళం, 1-30 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడశ్లోకాలకు, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్: హిందీ హిందీకే యుగ్ కవి తులసీదాస్ ప్రసంగము (హిందీ) వి. రామమూర్తి "రేణు", 7-30 హైద్రాబాదుబి వలె, 8-00 వంటెకంత పోతరాజు నాటిక, 8-30 ఢిల్లీ నుండి రికార్డు, 8-45 లలిత సంగీతం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రికార్డు, 9-45 జూతే టుడ్కే నాటిక (హిందీ), 10-15 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 లయవిన్యాసము, 12-30 హైదాబ్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, సింగరాజు సూర్యనారాయణ రాజు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక గాత్ర సంగీతం, 8-00 హైదరాబాదు ఎ వలె, 9-15 ఇండియా - చైనా భూతం. 9-25 విరామ సంగీతము, 9-30 హైద్రాబాదు ఎవలె, 9-45 సంగీతామృతం: టి. ఆర్. మహాలింగము: వేణువు, 10-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 దేశభక్తి గీతాలు, 7-30 అరిపిరాల సత్యనారాయణ మూర్తి: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాదు వలె, 8-30 హైద్రాబాదువలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 భారతదేశం:చైనా భూతం రూపకం. 12-30 కార్మికుల కార్యక్రమము ప్రాచీన వీరనాయకులు: వెంకటపతి రాజు ప్రసంగం, కె. బసవేశ్వరరావు ప్రస్తుత విశేషము మన కర్తవ్యము, 1-00 మహిళా సమాజం, 1-30 లలిత సంగీతం, ఎమ్. వి. రమణమూర్తి, 1-40 హిం-వా, 1-50 తె-వా 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము దళవతులారా ప్రబోధ గేయం, చెరుకు ఉత్పత్తిలో ప్రత్యేక కృషి, రామాయణము పురాణ కాలక్షేపం, ప్రకటనలు ధరలు, వాతావరణం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము చెప్పుకోతగ్గ వార్తలు, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 రణదుందుభి, 8-00 వంటెకంత పోతరాజు నాటిక, 8-30 ఢిల్లీ నుండి రికార్డు, 8-40 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా: చైనా భూతం. 9-30 ఢిల్లీనుండి రికార్డు, 9-45 లలిత సంగీతము: ఎమ్. వి. రమణమూర్తి, 10-30 అరిపిరాల సత్యనారాయణ మూర్తి: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

ఎరువులూ, మేలిరకం పనిముట్లు సరఫరా

న్యూఢిల్లీ సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, జులై 22

మేలిరకం వ్యవసాయ పనిముట్లు, మొక్కల రక్షణ సామగ్రి, తెగుళ్ళనివారణ ఔషధాలు- నీటిసరఫరాకు క్రమబద్ధం చేసేందుకూ, కొత్తరకం ఎరువులకు కర్షకాదాయం లభించేటట్లు చూసేందుకూ తీసుకోదగు చర్యలను గురించి యీ నెలాఖరున యిక్కడ జరిగే సమాజాభివృద్ధి వార్షిక సమావేశములో చర్చలు జరుగుతాయి.

రైతులు అమ్మోనియం సల్ఫేటును విరివిగా వాడుతున్నారు కాని నత్రజని ఎరువులను, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలోనూ, తూర్పు రాష్ట్రాలలోనూ రైతులు వాడటం లేదు. రైతులు పొటాషులో ఎరువుల ప్రదర్శన కార్యక్రమం కొంత కాలముగా అమలు జరుగుతోంది. ఈ ప్రదర్శన కార్యక్రమం జయప్రదమయ్యేటట్లు చూసే బాధ్యతను జిల్లా వ్యవసాయ శాఖాధికారికి అప్పగించాలన్న ఒకసూచన యీ సమావేశములో చర్చింపబడుతుంది.

సకాలంలో ఎరువులను సరఫరా చేయడంలో సహకార సంఘాలు మరింత క్రియాత్మకమయిన పాత్ర వహించేటట్లు చూసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమయింది.

పాతకాలపు పనిముట్లకన్న ఆధునిక వ్యవసాయ పరికరాలు మేలుఅని చూపే ప్రదర్శనలు సఫలం కాలేదు. ప్రతిపంట కాలంలోనూ వీటి ప్రదర్శన జరగాలని, రైతులు మేలిరకం పనిముట్లు వాడేటట్లు వారిని ప్రోత్సహించాలనీ సూచించబడింది. ఇందుకుగాను గ్రామసేవకులనూ, అభ్యుదయ కర్షకులనూ తర్ఫీదు చేయవలసి వుంది.

మొక్కల రక్షణ సాధన సామగ్రి, తెగుళ్ళ నివారణ ఔషధాల పంపిణీ పద్ధతులు ఒక్కొక్క రాష్ట్రములో ఒక్కొక్కరీతిగా వున్నాయి. ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, మధ్యప్రదేశ్, మద్రాసు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వీటి పంపిణీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యం క్రింద జరుగుతోంది. పంజాబు, కేరళ, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలలో సహకారసంఘాల ఆధ్వర్యం క్రింద అవి పంపిణీ చేయబడుతున్నాయి. సహకార సంఘాలే వాటిని నిలవచేసి, సకాలంలో రైతులకు అందజేయాలని సూచించబడింది.

ఉత్తమ పంచాయతిగా సీతంపల్లి గ్రామం ఎన్నిక

ఘనపూర్ పంచాయతి సమితి క్రింది 17గ్రామాల్లోనూటికినూరుపాళ్లుపన్నులవసూళ్లు

వరంగల్, జులై 22

ఘనపూర్ పంచాయతి సమితి గ్రామాల్లో పన్నులను వసూలు చేయడానికి ఇటీవల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు ప్రారంభించిన ప్రత్యేక కృషి మూలముగా 83 గ్రామపంచాయతులలో 17 గ్రామపంచాయతులు నూటికి నూరుపాళ్ళు పన్నుల్ని వసూలుచేసినట్లు తెలుపబడుతున్నది. మిగిలిన గ్రామాలలో పన్నుల వసూళ్ళ కృషి ఇంకా సాగుతున్నది.

వరంగల్ జిల్లాలో ఘనపూర్ పంచాయతి సమితి క్రిందగల సీతంపల్లి ఉత్తమ పంచాయతిగా నిర్ణయింపబడింది. 1962-63 లో ఉత్తమ పంచాయతిగా ఈ సీతంపల్లి గ్రామానికి 5 వేలు బహుమానం లభించగలదు. సమితి స్థాయిలో రాజవరం గ్రామపంచాయతి ఉత్తమమైనదిగా నిర్ణయింపబడినందున దీనికి వెయ్యి రూపాయల బహుమానం లభిస్తుంది.

హైద్రాబాదు బండి డ్రైవర్ల యూనియన్ కార్యవర్గం

హైద్రాబాదు, జులై 22

శ్రీ కె.ఎం. ఖాన్ అధ్యక్షతన నిన్న ఉదయం జరిగిన ఎద్దు బండ్ల డ్రైవర్ల సమావేశంలో హైద్రాబాదు బండి డ్రైవర్ల యూనియన్ పేరిట, ఒక రిజిస్టర్డ్ యూనియన్‌ను యేర్పాటు చేయుటకు, దీనిని ఐ.ఎన్.టి.యు.సి.కి అనుబంధ సంస్థగా రూపొందించుటకు సభ్యులు నిశ్చయించారు. ఈ యూనియన్ కార్యవర్గానికి దిగువవారు ఎన్నికైనారు: అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. ఎం. ఖాన్, శ్రీసేన్, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీ మహ్మద్ జహాంగీర్, జి. సత్తయ్య.

వాడరేవు నౌకా కేంద్రం అభివృద్ధి

కేంద్రమంత్రి రాజబహద్దూర్ అహమ్మద్ అలీఖాన్ చర్చలు

హైద్రాబాదు, జులై 22

విశాఖపట్నంలో ఉన్న వాడరేవు నౌకా కేంద్రాన్ని అభివృద్ధి పరచే విషయంపై కేంద్ర షిప్పింగ్ మంత్రి శ్రీ రాజబహద్దూర్, రాష్ట్ర మంత్రి శ్రీ అహమ్మద్ అలీఖాన్ నిన్న ఇక్కడ సుదీర్ఘంగా చర్చించారు. ఇండియాలో కెల్లా ఇది చాలా పెద్ద రేవు.

రవాణా, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖలోని డెవలప్‌మెంటు డైరెక్టరు శ్రీ పి. జా, రాష్ట్ర రేవుల అభివృద్ధి శాఖాధికారి, పి. డబ్ల్యు. డి. కార్యదర్శి ఈ చర్చలకు హాజరైనారు.

ఆధునికమైన రేవుగా రూపొందడానికి వాడరేవు నౌకా కేంద్రానికి సాధన సంపత్తి ఉందని, ప్రధాన ప్రమాదాలనుండి సురక్షితంగా ఉండగలదని పేర్కొనబడింది.

వాడరేవు నౌకా కేంద్రం అభివృద్ధికి భారత ప్రభుత్వం అన్ని సౌకర్యాలు సమకూర్చగలదని శ్రీ రాజబహద్దూర్ పత్రికా విలేకరులకు చెప్పారు.

వేలం ప్రకటన

హైద్రాబాద్ నాంపల్లి స్టేషన్‌రోడ్‌లో గల సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు సెటిల్‌మెంట్స్ డైరెక్టర్ కార్యాలయావరణలో 1-8-1968 ఉ॥ 11-0 గం॥ ప్రభుత్వ జీప్ నెం: ఎ. పి. ఎస్. 1486 బహిరంగ వేలంలో అమ్మబడును. ఉద్దేశ్యముగల పాటదార్లు వాహనమును పైకార్యాలయములో పని రోజులలో ఉ॥ 11-0 నుండి సా॥ 5-0 గం॥ మధ్య తనిఖీ చేసుకోవచ్చును. ఇతర వివరములకు డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు, హైద్రాబాద్‌తో సంప్రదించవచ్చును.

అమ్మకపు నిబంధనలు

1. ఉద్దేశ్యము గల పాటదార్లందరు అమ్మకం ప్రారంభించుటకు పూర్వం ర

నగరంలో నేడు

హిందీ ప్రచారసభ కార్యాలయములో నేడు హిందీ రచయితలు శ్రీ కాంధారీసింగుకు, హరివంశ బచన్‌కు సన్మానము ఏర్పాటు చేయబడింది.

6 వ సంయుక్త వారం:

రేఖా చిత్రాస్:

కోబ్రాగర్ల్

(ఈస్ట్‌మన్ కలర్)

తా: రాగిణి, మహిపాల్, తివారి, ఉల్లాస్, మారుతి, సుందర్, పోనీమోతి.

దర్శకత్వం: నానాభాయ్‌భట్ట.

సంగీతం: ఎస్. ఎన్ త్రిపాఠి.

ప్యాలెస్-హైదరాబాద్ ఆటలు: 3-30, 6-30, 9-30

మినర్వా-సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9-30

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి!

వాసుమూవీస్ అనుబంధాలు దర్శకుడు రామకృష్ణ-శ్రీధర్

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం, జేవీ పద్మిని.

సంగీతం: ఎమ్. బి. శ్రీనివాస్

దీపక్ హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్-పరంధామ్

—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

26-7-68 శుక్రవారం గొప్ప విడుదల

శక్తిమంతమైన జానపదగాథ....కనువిందైన కల్పన..... ఇరవై లక్షల వ్యయంతో తయారైన అద్భుత మహోజ్జ్వల చిత్రం.

రాయల్ స్టుడియోస్:

"దేవసుందరి"

(తెలుగు)

తా: కాంతారావు, జానకి, రాజనాల, జయశ్రీ, ఏ. వి. సుబ్బారావు, శివరావు, జాలంధర.

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

—శ్రీ కేవల్ ఆర్టు పిక్చర్స్ విడుదల

Edited Printed and published by N. Narothma Reddy M. A. for the Golkonda Publication Ltd. at Golkonda priting press Hyderabad A. P

లేఖావళి

కంపార్టుమెంటల్ ప్యాసైన వారి ఉన్నత విద్యాభ్యాస సమస్య

ఆర్యా!

హెచ్.ఎస్.సి. (కంపార్టుమెంటల్) ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇతర రాష్ట్రాలలో ఇంటర్, పి. యు. సి. పరీక్షలు ఇచ్చే సౌకర్యం ఉన్నది. కాని మనరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఇట్టి సౌకర్యం లేనందున రాష్ట్రములోని

అనేకవేల విద్యార్థులు అనేక వేల రూపాయలు ప్రవేశ రుసుం చెల్లించి మరో రాష్ట్రం అనగా మధ్యప్రదేశ్‌కు పోయి పరీక్షలు ఇచ్చి ఉత్తీర్ణులగుచున్నారు. ఆ విద్యార్థులను ఉస్మానియా విశ్వవిద్యాలయము వారు కూడా బి. ఏ. లో కూర్చొనుటకు అంగీకరిస్తున్నారు. ఇదే సౌకర్యం మన ప్రభుత్వం వారు మన రాష్ట్రములో కల్పించిన బీద విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేయడమెగాక ప్రభుత్వమునకు కూడా ఆదాయము వచ్చునుకదా! కావున మన ప్రభుత్వము వారు ఈ విషయమును సహృదయతతో ఆలోచించి హెచ్.ఎస్.సి. (కంపార్టుమెంటల్) ప్యాసైన విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాస సౌకర్యం కలుగచేస్తారని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

ఎస్. సుజాత

దేవరకొండ.

.....

వ్యవసాయ కూలీలు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ ప్రభుత్వం రైతుల అభ్యుదయానికి అనేకసదుపాయాలను, చట్టబద్ధంగాచేసి వారి మన్ననలందుకొన్నది. అందుకు ఆంధ్రప్రదేశ ప్రభుత్వం అభినందనీయమైనది. వ్యవసాయ, కూలీలకు కూడా అనేక విధముల సహకరించుచూ విద్య, ఉద్యోగ సదుపాయాలు సమకూర్చుటయేగాక, బంజరు భూములను పంచి వారి జీవపోషాధికి అనువగు విధానాలను సమకూర్చి గణనీయమైన అభ్యుదయాన్ని సాధించినారనుట అతిశయోక్తి కాదు. కాని యిటీవల ఆత్యయిక పరిస్థితుల దృష్ట్యా బంజరు భూముల పంపకం విధానములో కొంత మార్పునుతెచ్చి, కేవలం సైన్యంలో చేరువారి కుటుంబాలకు మాత్రమే యీ భూములు పంచడమగునని ఆర్డర్లు జారీచేసినారు. అందువలన బంజరుగావున్న లక్షలాది ఎకరాల భూమి నేడు సేద్యంలేకుండా నిలచిపోయివుంది. అటు సైనికులకు యివ్వక యిటు వ్యవసాయ కూలీలకు సాగుచేయనివ్వక బంజర్లను వృథాగా విడిచి వుంచుటలో దేశానికి యే విధమైనఉపయోగమూలేదు. నేడు ఆహార కొరతతో దేశం యితర దేశాలపై ఆధారపడి యున్న విషయం - సత్యదూరం కాదు. నేడు కొల్లేరులో 22 వేల ఎకరాల భూమిసాగుకు అన్ని విధాల అనుకూలముగావున్నది. చిన్న చిన్న సాసైటీలక్రింద భూమిలేని వ్యవసాయ కూలీలకందరకు ఆ భూమిని పంచి వారికి వలయు వ్యవసాయ సాధనాలు, పరికరాలు, ఎరువులు, ఇంజన్‌లు వగైరాలను సరఫరాచేసి అధికాహారోత్పత్తిని సాధించి యీ ఆత్యయిక పరిస్థితులలో దేశానికి తోడ్పడం ఎంతేని అవసరం.

ప్రభుత్వం సైనికులకు యీభూములు యివ్వనెంచితే వారికి కొంత శాతమును కేటాయించి మిగిలిన భూమిని యీ వ్యవసాయకూలీలకుపంచి తక్షణ సాగుకు అవకాశం కలిగించుట ఎంతేని ఉత్తమం.

ఈ శాసనసభా సమావేశాలలో, హరిజన, గిరిజన తదితర వెనుకబడిన జాతుల శాసనసభ్యులు-యీ సమస్యను దృష్టియందుంచుకొని, నిరుపేదలయిన వ్యవసాయ కూలీల జీవనోపాధికి అనువైన బంజర్ల సాగును ప్రభుత్వం అరికట్టకుండా సాధ్యమైనంత త్వరలో వారికి ఆయా-బంజర్లను పంచియిచ్చి, అధికాహారోత్పత్తితో దేశంలో ఆహార కొరతను తమ ఆకలి బాధను తీర్చు అవకాశాలను కలిగించువరకునిదురించరాదని యీ పేద వ్యవసాయ కూలీల దుర్భర దారిద్ర్య జీవిత సమస్యలను ప్రభుత్వదృష్టికి తెచ్చుటకు దేశం పొడవునా-సభలూ-సమావేశాలుచేసి తీర్తానాలద్వారా మహజర్లు, మెమోరాండాలు పంపించవలసిందిగా కోరుచున్నాను.

వ్యవసాయ కూలీ సంఘాల నాయకులు, కార్యకర్తలు యీ సమస్యపై తగిన ఆందోళనచేసి పేదలకు తగు న్యాయంజరుగువరకు నిదురించరాదని హెచ్చరించుచున్నాను.

ఇట్లు

నంబూరి శ్రీనివాసరావు

21-7-68 కార్యదర్శి,

ఆం॥ప్ర॥వ్య॥ కూలీ, కాంగ్రెస్,

ఏలూరు పశ్చిమ॥జిల్లా.

సోమరితనమే మృత్యుమార్గం

మాస్కో, జులై 22

ఒడెస్సా ప్రాంతంలో నివసిస్తున్న మాలేరుదరి యెంకో అనే 112 ఏళ్ళ వయసుగల గ్రామీణుడు దీర్ఘకాలం జీవించడానికి కాయకష్టం చాల అవసరమంటున్నాడు; సోమరితనం విశ్రాంతికాబోదనీ, అది క్రమంగా మృత్యువును ఆహ్వానించడమేననీఅతని అభిప్రాయం. ఇప్పటికీ యీ పల్లియుడు ఆరోగ్యంగా, దృఢంగా వున్నాడు. ఇప్పటికీ కష్టపడి పని చేస్తాడు. అతని కుటుంబంలో 98మంది వున్నారు, గ్రామ జనాభాలో మూడవ వంతుమంది అతని సంతతి వాళ్ళేనట.

పి.సి.సి.లోని ఉభయ వర్గాలు సమైక్యం కాగలవని శ్రీ శాస్త్రి ఆశాభావం

కొందరు కొత్త డి. ఆర్. ఓ. లను నియమించాలని వెల్లడి

హైదరాబాద్, జులై 22

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీలో ప్రస్తుతము ఉన్న రెండు వర్గాలూ సమైక్యము కాగలవన్న ఆశాభావాన్ని కేంద్ర హోంమంత్రి శ్రీలాల్ బహద్దుర్ శాస్త్రి నిన్న ఇక్కడ వ్యక్త పరిచారు. ఉభయవర్గాలకు ఐక్యత ప్రధాన లక్ష్యముగా ఉండాలన్నారు.

శ్రీ శాస్త్రి నిన్న రాజభవన్‌లో ఉభయ వర్గాల నాయకులను రెండవ సారి కలిశారు. ఢిల్లీలో మొదటిసారి కలిసిన విషయము మాపాఠకులకు విదితమే. ఢిల్లీ వెళ్ళేముందు విలేఖరులతో మాట్లాడుతూ ఆయన పై ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. వ్యవహారసుంతా ఒక ఆకృతి దాల్చిందనీ, ఇక ప్రయత్నము చేయవలసి ఉందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ విషయమై ఎక్కువ శ్రద్ధ కనపరుస్తున్నారనీ, తాము ఆయనతో సుదీర్ఘముగా మాట్లాడామనీ, ప్రస్తుతము ఉన్నవిభేదాలను పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి ఆతురత పడుతున్నారని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఐక్యత అత్యంత ప్రధానావసరమన్నారు. సంస్థలో ఐక్యత ఉండంటే, ప్రభుత్వములోనూ ఐక్యత ఉన్నట్టేనని హోంమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ దినదినాభివృద్ధి చెందుతున్న పెద్దరాష్ట్రమనీ అందువల్ల సంస్థ, ప్రభుత్వము మధ్యన ఐక్యత నెలకొనడము సముచితమని శ్రీలాల్ బహద్దుర్ శాస్త్రి అన్నారు.

మెజారటీ, మైనారటీ ఉండవచ్చునీ అయితే ముఖ్యముగా కావలసింది. ఐక్యత పరస్పర సాన్నిహిత్యమని, మైనారటీని కూడా తనవెంట కొనిపోవడము మెజారిటీ కర్తవ్యమని ఆయన అన్నారు.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాధవ్ జిల్లారిటర్నింగు అధికారులుగా నియమించిన రాష్ట్రీతరులలో డజనుకు తక్కువమంది తమ సమ్మతిని తెలియజేయలేదని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి చెప్పారు. వారి స్థానములో ఇతరులను నియమించవలసి ఉంది.

నిష్పాక్షికముగా పనిచేసే వ్యక్తులనే డి. ఆర్. ఓ. లుగా నియమించాలని ఆయన అన్నారు. అయితే వారి స్థానములో రాష్ట్రములోని వ్యక్తులను నియమిస్తారా లేక రాష్ట్రేతరులను నియమిస్తారా అన్న విషయంపై తానేమీ చెప్పజాలనని శ్రీ శాస్త్రి అన్నారు.

సంస్థాగత ఎన్నికలకు సంబంధించి ప్రదేశ్ రిటర్నింగు ఆఫీసరుకుసహాయం చేయడము సలహా ఇవ్వడము తనకర్తవ్యమని ఆయన అన్నారు. ఎవరైనా తన సలహాను కోరితే ఏదైనావివాదం తల ఎత్తితే దాన్ని పరిష్కరించు కోడములో తాను సహాయము చేస్తానని శ్రీ శాస్త్రి అన్నారు.

మంత్రివర్గ విస్తరణ

సంజీవరెడ్డి ప్రస్తుత మంత్రివర్గంలో ఒకే ఒకవర్గము సభ్యులున్నారనీ ఇతర వర్గానికి కూడా ప్రాతినిధ్యము కలిగించే విధంగా ఎందుకు దాన్నివిస్తృత పర్చరాదనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య చేసిన ప్రకటనపై తమ అభిప్రాయాలేమిటని విలేఖరులు ప్రశ్నించగా ఆ విషయము తనకు సంబంధించినది కాదనీ రెండవ సంగతి ఏమంటే ఆ సమస్యనుపార్టీ పరిశీలించవలసి ఉందని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి అన్నారు. మంత్రివర్గ నిర్మాణానికి ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ బాధ్యతలేదని ఆయన చెప్పారు.

మంత్రివర్గాన్ని విస్తృతము చేయడము ప్రారంభిస్తే దానికి అంతు ఉండదన్నారు.

.....

రాష్ట్ర సైక్లింగ్ సంస్థ

నూతన కార్యవర్గం ఎన్నిక

హైద్రాబాదు, జులై 22

ఆంధ్రప్రదేశ్ సైక్లింగు అసోసియేషన్‌కు 1968-69 సంవత్సరాలకై యీ దిగువ కార్యకర్తలు ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు:

అధ్యక్షుడు: రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ కె. సీతయ్య గుప్త, అహ్మద్ మొహియుద్దీన్, కార్యదర్శి: కె. రామస్వామి, సంయుక్త కార్యదర్శి: కె. కృష్ణ, కోశాధిపతి: డి. కె. నర్సేనా, కార్యవర్గ సభ్యులు: ఫకీర్ మహ్మద్, కె. ఎస్. దయానందము, హబీబ్ హసన్.

పాట్రన్ కామాతయాజీ, ఇరువురు సైక్లిస్టులు కనియప్పన్, ప్రకాశ్ సింగుల మృతికి సంతాప సూచకముగా రెండు నిమిషాలు మౌనం పాటించబడింది.

కొలిమిగుండ్ల పరిషత్తు హైస్కూలు

జిల్లాపరిషత్తుఅధ్యక్షునిహెచ్చరిక

కర్నూలు, జులై 22

"కర్నూలుజిల్లాలోని కొలిమిగుండ్ల పరిషత్తు హైస్కూలులో మొన్న ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో కూర్చున్న విద్యార్థులందరూ తప్పిపోవడానికి కారణాలను తెలుసుకోవడమేగాక ఆ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు బాధ్యతారహితముగా ప్రవర్తించినాడనే ఆరోపణ జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి చేశారు. దానికి కారణాలు తెలుసుకొంటున్నారు. జిల్లాలోని ప్రతి హైస్కూల్లును స్వయముగా పరిశీలించి ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి ఉపాధ్యాయుల బాధ్యతలను అయన గుర్తుకుతెస్తూన్నారు. (స్వ.వి)

పహల్‌గామ్‌లో జరిగిన మేఘ పతనం వల్ల 50 మంది మృతి

శ్రీనగర్, జులై 22

లిడ్డార్‌లోయలోగల పహల్‌గామ్ వద్ద మేఘపతనంవల్ల కొందరు యాత్రికులతోసహా కనీసం 50 మంది చనిపోయి ఉంటారని పలువురు గాయపడినారని అనధికారిక వార్తలవల్ల తెలుస్తున్నది.

అధికార వర్గాలు ఇరువది నుండి ముప్పదివరకు చనిపోయి ఉంటారని అంచనా వేస్తున్నారు.

మేఘపతనంవల్ల కొండభాగం కూలిపడటముతో కనీసం రాళ్ళకుప్పలక్రింద పడి కనీసం వందమందయినా మరణించి ఉంటారని చాలాగుడిసెలు హోటళ్ళు ధ్వంసమయినాయనిధృవపడనివార్తల వల్ల తెలుస్తున్నది. కూలిపడిన రాళ్ల పైనున్న వృక్షసముదాయాల తొలగించడము జరుగుతున్నది. రోడ్డు ప్రక్కన ఆపబడిన ఒకకారు, ఒకజీపు 15 అడుగుల ఎత్తు పేరుకొని పోయిన రాళ్ళ కుప్పలక్రిందపడి నలిగి పోయినవి. టెలిఫోన్ సంబంధాలు కొంతభాగం దెబ్బతిన్నవి.

సాయంత్రం 5-30 గంటల వేళ అకస్మాత్తుగా పెద్ద ధ్వనితో మేఘం కూలిపడి దాదాపు 50 అడుగుల ఎత్తు వీరు ఒకేతడవ సముద్రంలా పడింది. దానితో కొండ రాళ్ళు చెట్లు కూలి పడినవని ఈ ప్రమాదాన్ని కళ్ళారా వీక్షించిన ఒకరు తెలిపారు.

సుల్తాన్ బజారులో శకటాల ప్రయాణాల నిలిపివేత

హైద్రాబాదు గృహ యజమానుల సంఘ కార్యదర్శి ప్రకటన

హైద్రాబాదు, జులై 22

హైద్రాబాదు నగర పోలీసు అధికారులు, సుల్తాన్ బజారు హప్మత్ గంజ్ ప్రాంతాలలోకి మోటారు వాహనాలు మొదలయినవి ప్రవేశించకుండా చేయుటకయి వాటి రాకపోకలను నిషేధించినట్లు నగర గృహ యజమానుల సంఘ కార్యదర్శి తెలుపుతూ ఒకప్రకటన చేశారు. ఈ చర్యవల్ల జంటనగరాలలోని సరుకులు ఒకచోటి నుంచి మరోచోటికి తీసుకు వెళ్ళడానికి అవరోధమేర్పడిందని ప్రకటనలో తెలిపారు. ఈప్రాంతాలు ముఖ్య వ్యాపార కేంద్రాలు అభివృద్ధి చెందడానికి వందయేండ్లు పట్టిందని జంటనగరాల శాంతిభద్రతల పరిరక్షకుల ఒక్కకలం పోటుతో ఈ చర్య తీసుకోబడిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనివల్ల ఈ ప్రాంతాలలో వ్యాపారం చేస్తున్న వందలాది వర్తకులు వేలాది దుకాణాలపనివారు వేలాదిఖాతాదార్లు సరుకుల రవాణా ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి యేర్పడిందన్నారు.

వివిధ మోటారు వాహనాలు మొదలయినవాటిరాకపోకలు లేకుండా రోడ్డు రెండుప్రక్కల మూసివేయుటకయి తీసుకొన్నచర్య కనివినీ ఎరుగని విషయం. రద్దీఎక్కువగాఉన్న రోడ్లకు ఒకవైపు దారి వదలటం సహజం అయితే పబ్లికురోడ్డుకు రెండుప్రక్కల మూసివేయుట ఊహకు అందని విషయమని చెప్పకతప్పదు. ఇంతేకాక ఈ చర్యవల్ల ఈ ప్రాంతాలకు

వివిధ పరిశ్రమలలో వేతనాల సర్వే

న్యూఢిల్లీ, జులై 22

దేశంలోని 44 ప్రముఖ ఉత్పత్తిదార్ల సంస్థలూ, గనులు, తోటల పరిశ్రమలలో జరిగిన కార్మిక వేతనాలసర్వే తాలూకు నివేదికను కేంద్రకార్మికఉద్యోగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తాలూకు కార్మిక సమాచార కార్యాలయము విడుదల చేసింది.

ఆయా పరిశ్రమలలోని కార్మికుల వేతనాల రేట్లు, ఓవర్‌టైం, ప్రోత్సాహకర బోనసుపథకాలకు సంబంధించిన సమాచారం ఆ నివేదికలో పొందుపర్చబడింది. వేతనాలు నిర్ణయించే అధికారులకు యీ సర్వే విశేషంగా తోడ్పడుతుంది.

సగటు రోజువారీ వేతనం

పైనపేర్కొన్న పాచు పరిశ్రమలలో పాచుమంది కార్మికుల సగటు రోజువారీ వేతనము రూ. 2.01 నుంచి రూ. 5.00 వరకూ వున్నదని ఈసర్వే ఫలితంగా తెలిసింది. ఒక్కొక్క పరిశ్రమలోని కార్మికులందరి వేతనాలను లెక్కలోకి తీసుకుంటే అవి పరిశ్రమకూ కాగా తేడాగావున్నాయి. అవ్యవస్థీకృతమూ వ్యవసాయ సంబంధమైన అగ్గిపెట్టెలు, బీడీ, బీడీవిక్రయఫ్యాక్టరీలు, పొగాకు పదునుచేసే పరిశ్రమ, బోల్టులు కీలల పరిశ్రమ, తోటలపరిశ్రమలలో సగటు వేతనాలు తక్కువే. యెందువల్ల నంటే ఆ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు నైపుణ్యం అవసరంలేదు. ఆ పరిశ్రమలలో అధిక సంఖ్యాకుల రోజువారీ సగటు వేతనం రూ. 2ల కంటె తక్కువగా వుంది.

జవుళి, ఇంజినీరింగు, సిమెంటు, కాగితం, పరిశ్రమలు, పెట్రోలియం శుద్ధి కర్మాగారాలు, సిగరెటు ఫ్యాక్టరీలు, బొగ్గు గనుల వంటి వ్యవస్థీకృత పరిశ్రమలలోని కార్మికుల సగటురోజువారీ వేతనాలు రెండు రూపాయల కంటె ఎక్కువే వుంది.

రోజువారీ సగటు వేతనాలు 5 రూపాయలు మించివున్నపరిశ్రమలలో లోహపు గనుల పరిశ్రమ, నౌకా నిర్మాణ పరిశ్రమ, చమురు శుద్ధి కేంద్రాలు, సబ్బులఫ్యాక్టరీలు, సిగరెటు ఫ్యాక్టరీలు వున్నాయి.

మొత్తం వేతనములలో

అనేక పరిశ్రమలలో మూలవేతనాలు మూల వేతనం, కరువుభత్యం వేతనాల మొత్తంలో సున్నా శాతము నుంచి 100 శాతం వరకూవుంది.

వస్త్రాల ఫ్యాక్టరీలు, బీడీ ఫ్యాక్టరీలు, కాఫీ, రబ్బరు తోటలు, ఆభ్రకం గనులు మినహాగా ఓవర్‌టైము పద్ధతి మిగతా అన్ని పరిశ్రమలలోనూవున్నది. కొన్ని పరిశ్రమలలో, నూటికి 50 శాతం యూనిట్లలో ఓవర్‌టైముపద్ధతి వున్నది. మిగిలిన పరిశ్రమలలో 10 శాతం యూనిట్లలో వున్నది. అయితే యీ యూనిట్లలోని కార్మికులందరూ ఓవర్‌టైముపని చేయవలసిన అవసరం లేదు. అత్యవసరమైన మరమ్మతులు చేసేవారూ, సరుకులు, ముడి సరుకుల ఎగుమతి దిగుమతి పనివారికే యిది పరిమితమై వున్నది.

కార్మికుల గంటవారీ ఓవర్‌టైము ఆదాయం వివిధ పరిశ్రమలలోరూ. 0.46 నుంచి రూ. 1.99 వరకూ వున్నది.

ప్రోత్సాహక బహుమతి పథకాలు

ప్రోత్సాహక బహుమతి పథకాలు అనేకపరిశ్రమలలో ప్రవేశపెట్టబడ్డాయి. ఈతీరుపథకంఅమలులోవున్న యూనిట్ల శాతం తక్కువగానే వుంది. ఈ పథకం క్రింద కార్మికుల రోజువారీ సగటు అర్జన ఇనుము గనులలో రూ. 0.09 కాగా అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలలో రూ. 4.35 వరకూ వున్నది.

నల్లగొండజిల్లాకు ఫెర్టిలైజర్లకోసం 4.9 లక్షల కేటాయింపు

ఖారీఫ్ పంటల ఉద్యమం నిమిత్తం ఋణాలకై మరో 2 లక్షలు మంజూరీ

నల్లగొండ, జులై 22

నల్లగొండ జిల్లాకలెక్టరు అల్లాయార్‌ఖాన్ జిల్లాపరిషత్తు వ్యవసాయ స్థాయీసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఈ సంవత్సరం జిల్లాకు ఫెర్టిలైజర్ల నిమిత్తం 4.9 లక్షలు కేటాయించబడ్డాయనీ జిల్లాలోని వివిధ గోదాముల్లో 5 వేల టన్నుల ఫెర్టిలైజర్లు నిలువ ఉంచబడ్డాయనీ తెలియజేశారు.

ఖారీఫ్ పంటల ఉద్యమం సందర్భముగా రైతులకు వ్యక్తిగత బాధ్యతపై ఋణాలివ్వబడుతాయనీ అందుకై 2 లక్షలు కేటాయించబడిందనీ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ జనార్దనరావు తెలియజేశారు.

నాగార్జునసాగరు, నడిగూడెం కానంగల్, చెల్లంపల్లి, చినరావులపల్లి గ్రామాల్లో పశువైద్య చికిత్సాలయాలు ఏర్పాటు చేయబడినట్లుకూడా కలెక్టరు యీ సమావేశంలో తెలియజేశారు.

గ్రామాల వైద్యుతికరణ పథకము ప్రకారము 1962 మార్చి ఆఖరుకు జిల్లాలోని 83 గ్రామాల్లో విద్యుచ్ఛక్తి సౌకర్యము కల్పించబడినట్లుకూడా ఆయన చెప్పారు.

.....

గంగా ప్రవాహం వల్ల 3 వేల ఎకరాల భూమి కోత

మాంఘీరుజిల్లాలో వరదల తీవ్రత

మాంఘీర్, జులై 22

గంగానది నీటి వరద మట్టం పెరగడముతో మాంఘీరు జిల్లాలో అనేక చోట్ల నది ఒడ్లు కోసుకొని పోతున్నాయి.

సింహా, పివరాయి, పతువా, మాల్కాపాక్ గ్రామాలందు ఈ నది కోత సంభవించిందని తెలుస్తున్నది. ఈ కోతవల్ల 3 వేల ఎకరాల భూమి నదీ గర్భంలో కలిసిపోయిందట.

గండక నది వరదలవల్ల కూడా చేగుసరై, ఖాగారియా సబ్‌డివిజన్లలో అనేక ప్రదేశాలు జలమయమయ్యాయి. కివుల్టరుహార్, బదువా అను మరో రెండు నదులు కూడా గత వారంరోజులుగా ఇరిసిన వర్షాలవల్ల పొంగిప్రవహిస్తున్నాయి.

వనులమీద వచ్చిపోయే పౌరులు, స్థానిక వ్యాపారస్తులు, ఇక్కడ ఇండ్లలో నివసించేవారు కూడ (వాహనాలున్నవారు) నడవవలసిన అవసరమేర్పడుచున్నది. రోడ్డుకు ఇరుప్రక్కల మూసివేయాలన్న నిర్ణయాన్ని తిరిగి పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని గృహ యజమానుల సంఘ కార్యదర్శి ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ గిరిజా గైడ్సు

3, 4, 5 గ్రేడ్సుకు

అన్ని సజెస్టెడ్సుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణముల ననుసరించి వెలువడినవి!

ప్రతులకు:

శ్రీ గిరిజా పబ్లికేషన్సు

మెయిన్‌బజార్ :: విజయవాడ-1

SUVARNA

ప్రకటన

ఉపాధ్యాయుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు

దేశంలోని ప్రాథమిక, సెకండరీ పాఠశాలలు (వికలాంగుల విద్యా సంస్థలతోపాటు) ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, యోగ్యత గలిగిన వారిపిల్లలకు సహాయపడడానికి భారతప్రభుత్వం 1961-62 లో నిశ్చయించింది. అందుచేత అట్టి ఉపాధ్యాయుల యోగ్యతగల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్పులను ఇచ్చేందుకు వీలుగా భారతప్రభుత్వం మూడవ పంచవర్ష ప్రణాళికలో ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. 1961-62 సం. కాలంలో తొలిసారిగా యీ స్కాలర్‌షిప్పులు యివ్వబడ్డాయి. అవి 1962-63 సం. కాలానికి పొడిగించబడ్డాయి.

ఈ పథకం 1963-64 సం. కాలానికి కూడా పొడిగించబడింది ఈ పథకంక్రింద భారతదేశమంతటా మొత్తం 500 స్కాలర్‌షిప్పులు యివ్వబడతాయి. 1963 మార్చి - ఏప్రిలు కాలంలో జరిగిన పాఠశాల ఆఖరి పరీక్ష (ఉన్నత పాఠశాల / సెకండరీ పాఠశాల / మెట్రిక్యులేషన్ / హయ్యర్ సెకండరీ)ను బట్టి యీ స్కాలర్‌షిప్పులు యివ్వబడుతాయి. 1963 సం. మార్చి-ఏప్రిల్ కాలంలో జరిగిన పి. యు. సి. పరీక్ష పాసయినవారుకూడా యీ స్కాలర్‌షిప్పును పొందడానికి అర్హులు.

2. మూడవ ప్రణాళికా కాలంలో ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 42 స్కాలర్‌షిప్పులు, పై పేరాలో వివరించబడిన పరీక్షా ఫలితాలనుబట్టి ప్రాథమిక, సెకండరీపాఠశాలల్లోని ఉపాధ్యాయుల పిల్లలకు యివ్వబడ్డాయి.

3. వికలాంగులకై ఉద్దేశించబడిన విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులతోపాటు ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో (మాధ్యమిక పాఠశాలలు కూడా) పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలు, యీ సంవత్సరం జరిగిన మెట్రిక్/హైస్కూలు/హయ్యర్ సెకండరీ పాఠశాల లేక దానికి సమానమైన పాఠశాల ఆఖరి పరీక్షలు / ప్రీ-యూనివర్సిటీ పరీక్షలలో ప్రథమ శ్రేణిలో పాసయినా (లేక ప్రథమ శ్రేణి లేనప్పుడు అన్నింటిలో కలిపి 60% మార్కులు వచ్చినా) అట్టివారు యీ స్కాలర్‌షిప్పుకై దరఖాస్తు చేయవచ్చును. అంతకుముందు సంవత్సరాలలో స్కూలు లీవింగు పరీక్ష లేక ప్రీ-యూనివర్సిటీ పరీక్షలకు హాజరయినవారు యీ స్కాలర్‌షిప్పుకు అర్హులుకారు.

4. ఈ స్కాలర్‌షిప్పులను భారత ప్రభుత్వం పూర్తిగా అభ్యర్థుల మొత్తం మార్కుల శాతాన్ని అనుసరించి యోగ్యతల ప్రకారం యిస్తుంది.

5. 1963-64 సం. కాలానికియిచ్చే స్కాలర్‌షిప్పులకై దరఖాస్తులు కోరబడుతున్నాయి. షరతులు, నిబంధనల పత్రాలూ ఖాళీ దరఖాస్తు పత్రాలూ జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాలలోను, రాష్ట్రంలో పాఠశాలల ఇన్‌స్పెక్షన్ కార్యాలయాలలోను, హైదరాబాదులోని విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలోను లభించగలవు. పూర్తి చేసిన దరఖాస్తులు 16-8-68 లోగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు హైదరాబాద్-22 కు అందవలెను.

6. ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల పిల్లలు, 1968 మార్చి-ఏప్రిల్ లో జరిగిన ఇంటర్ మీడియెట్ లేక దానికి సమానమైన పరీక్ష (ప్రీ ప్రొఫెషనల్, ప్రీ ఇంజనీరింగు) లేదా డిగ్రీ కోర్సుల్లో మొదటి సంవత్సరపు పరీక్ష [బి. ఎ. / బి. ఎస్సి. / బి. కాం. / బి. ఎస్సి. (అగ్రి)] లలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయిన వారుకూడా దరఖాస్తు చేయవచ్చును. 1968-64 కాలంలో ఈ పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారికి కొన్ని స్కాలర్‌షిప్పులను కేటాయించే అవకాశం వుంది. ఇంతవరకూ యీ పరీక్షలకు అట్టి కోటా ఏదీ కేటాయించబడలేదు.

(సం) బాఖర్ మహమూద్

ప్రభుత్వ ఉపకార్యదర్శి